

RNI Regd.No: APTEL/2012/45871

# ఇదినిజం

సాయంకాలం దినపత్రిక

పొట్టిశ్రీరాములు నెల్లూరు | సంపుటి : 19 | సంచిక: 222 | ఎడిటర్: మాదాల వెంకటశేషగిరి | బుధవారం 22, ఏప్రిల్ 2026 | పేజీలు : 08 | వెల: 02

## జాతీయ ప్రయోజనాల కోసం పనిచేస్తున్న ప్రధానికి ..

# తమ సంపూర్ణ మద్దతు

### తమిళనాడు ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు



చెన్నై, : ఇదినిజం : మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ బిల్లులను కాంగ్రెస్, దానిమిత్రపక్షాలను అడ్డుకునిఏంసాధించారనిఏపీ ముఖ్యమంత్రి చంద్ర బాబునిలదీశారు. తమిళనాడులో ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళ వారం నాడు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్తో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్, డీఎంకే కూటమిపై తీవ్రస్థాయిలో విరు చుకుపడ్డారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం ద్వారా ద్వారా ఆ ఆ పార్టీలు కేంద్రాన్ని కాదని, మహిళలనే ఓడించాయని ఆయన ఘాటుగా విమర్శిం చారు. తాను దక్షిణాది రాష్ట్రాల పక్షాన మాట్లాడుతున్నానని స్పష్టం చేస్తూ, జాతీయ ప్రయోజనాల కోసం పనిచేస్తున్న ప్రధానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు.

**సీట్లు ఎలా తగ్గుతాయి?**

డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు సీట్లు తగ్గుతాయని ప్రచారం జరుగు తోందన్నారు. దీనిపై నోరు విప్పిన సీఎం చంద్రబాబు, డీలిమిటేషన్ వల్ల సీట్లు పెరుగుతాయన్నారు. సీట్ల పెంపు గురించి బిల్లులో స్పష్టంగా ప్రస్తావించారని గుర్తు చేశారు. తమిళనాడులో 39 లోక్సభ స్థానాలు ఉండ మిటేషన్ తర్వాత అసంఖ్య 59కి పెరుగుతుందన్నారు. కేవలం తమిళనాడు. మాత్ర మే కాదు. ఏపీ తెలంగాణలో సీట్లు పెరుగుతాయన్నారు. డీలిమిటేషన్ ప్రక్రియలో ఏ రాష్ట్రానికి అన్యాయం జరగదని, అన్ని రాష్ట్రాల్లో ఒకటే ఫార్ములాతో సీట్ల పునర్విభజన జరుగుతుందన్నారు. జనగణన ఆధారంగావెళ్తే దక్షిణాది రాష్ట్రాలు వెనుకపడే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

**మోదీ ముందుచూపున్న నాయకుడు**

తాను ద్రవిడ వ్యక్తినేనని, దక్షిణాది అభివృద్ధి పట్ల ప్రత్యేక దృష్టి ఉందన్నారు. దేశంలో ముందుచూపు ఉన్న నాయకుడు ప్రధాని నరేంద్రమోదీ అని, అభివృద్ధి దిశగా తీసుకెళ్లే విజనరీ లీడరని అన్నారు. చెన్నై ఇన్ఫ్రాస్ట్రక్చర్లో పెద్దగా మార్పులేదని, మూడు దశాబ్దాల మాదినిగానే ఉన్నాయన్నారు. చెన్నై సెంట్రల్ రైల్వేస్టేషన్కు ఎంజీ రామచంద్రన్ పేరు పెట్టింది కేంద్ర ప్రభుత్వ మేనని, హైస్పీడ్ రైలు ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రకటించారని గుర్తు । చేశారు.



## ఏపీలో.. మరో

(ఇదినిజం ప్రతినిధి):

# ఎయిర్‌పోర్ట్

## నెల్లూరు జిల్లాలో నిర్మాణం

### త్వరలోనే పనులు ప్రారంభం.. జూలై నుంచి భోగాపురం నుంచి విమాన సర్వీస్‌లు

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు శుభవార్త. రాష్ట్రంలో మరో కొత్త విమానాశ్రయం నిర్మాణానికి అడుగులు పడ్డాయి. అతి త్వరలోనే ఈ ఎయిర్‌పోర్ట్ నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. నెల్లూరు జిల్లా దగదర్తిలో నిర్మించనున్న గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం మొదటి దశ పనులను రూ.916 కోట్ల వ్యయంతో చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రాజెక్టును పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ మోడల్‌లో చేపట్టనున్నారు. రాష్ట్ర విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ (ఏపీఏడీసీఎల్) దీనిని నిర్వహించనుంది. త్వరలోనే ఈ కొత్త విమానాశ్రయానికి శంకుస్థాపన చేయనున్నారు. సుమారు 1332 ఎకరాల్లో ఈ విమానాశ్రయాన్ని నిర్మించబోతున్నారు. ఈ విమానాశ్రయాన్ని జాతీయ రహదారులు, పోర్టులు, పారిశ్రామిక జోన్లకు అనుసంధానించనున్నారు. దీని వల్ల నెల్లూరు జిల్లా, చుట్టుపక్కల ప్రాంతాలు పారిశ్రామికంగా అభివృద్ధి సాధించేందుకు అవకాశం లభిస్తుందని అంటున్నారు. దీంతో పాటు పర్యాటకం, లాజిస్టిక్స్ దాని అనుబంధ రంగాలు మరింతగా అభివృద్ధి చెందుతాయని అంచనా వేస్తున్నారు.

**దశలవారీగా నిర్మాణ పనులు**

- ఈ ఎయిర్‌పోర్ట్ నిర్మాణ పనులను దశలవారీగా చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. తొలి విడతలో 1.4 లక్షల మంది ప్రయాణికుల వార్షిక సామర్థ్యంతో అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత దాన్ని 15 మిలియన్ల వరకు పెంచేలా సౌకర్యాలు కల్పించనున్నారు.
- ఇక భవిష్యత్తులో ఈ విమానాశ్రయంలో కార్గో ఫెసిలిటీ కూడా ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. అయితే ఇప్పటికే ఈ ఎయిర్‌పోర్ట్ కోసం భూసేకరణ, విద్యుత్, నీరు, టెలిఫోన్ కనెక్టివిటీ కోసం ప్రభుత్వం ఈ ఏడాది జనవరిలో 54 కోట్లు విడుదల చేసింది.
- ఈ క్రమంలో వీలైనంత త్వరగా పనులు చేపట్టేందుకు అధికారులు రెడీ అవుతున్నారు. జూన్ లేదా జూలైలో దగదర్తి ఎయిర్‌పోర్ట్ పనులకు శంకుస్థాపన చేయాలని భావిస్తున్నారు. ఈ మేరకు నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాంశు శుక్లా ప్రకటించారు.

అమరావతి, (ఇదినిజం ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ ప్రజలకు శుభవార్త. రాష్ట్రంలో మరో కొత్త విమానాశ్రయం నిర్మా ణానికి అడుగులు పడ్డాయి. అతి త్వరలోనే ఈ ఎయిర్ పోర్ట్ నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. నెల్లూరు జిల్లా దగదర్తిలో " గ్రీన్ నిర్మించనున్న ఫీల్డ్ విమానాశ్రయం మొదటి దశ పనులను రూ. 916 కోట్ల వ్యయంతో చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రాజెక్టును పబ్లిక్ ప్రైవేటీ పార్టనర్షిప్ మోడల్ చేపట్టనున్నారు. రాష్ట్ర విమానా శ్రయాల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ (ఏపీఏడీసీఎల్) దీనిని నిర్వహించనుంది. త్వరలోనే ఈ కొత్త విమానా శ్రయానికి శంకుస్థాపన చేయనున్నారు. సుమారు 1332 ఎకరాల్లో ఈ విమానా శ్రయాన్ని నిర్మించబోతున్నారు. ఈ విమానా శ్రయాన్ని జాతీయ రహదారులు, పోర్టులు, పారిశ్రామిక జిల్లా, చుట్టుపక్కల జోన్లకు అనుసంధానించను న్నారు. దీని వల్ల నెల్లూరు ప్రాంతాలు పారిశ్రామికంగా అభివృద్ధి సాధించేందుకు అవకాశం లభిస్తుందని అంటున్నారు. దీంతో పాటు పర్యాటకం, లాజిస్టిక్స్ దాని అనుబంధ రంగాలు మరింతగా అభివృద్ధి చెందుతాయని అంచనా వేస్తున్నారు. ఈ విమానాశ్రయం నిర్మాణం పూర్తి అయ్యి అందుబాటులోకి వస్తే. నెల్లూరు జిల్లా ముఖ చిత్రం మారిపోతుంది అంటున్నారు. త్వరలోనే ఈ అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణం పనులు చేపడతామనీ తెలిపారు. ఈ ఎయిర్పోర్ట్ నిర్మాణ పనులను దశలవారీగా చేపట్ట నున్నట్లు అధికారులు తెలిపారు. తొలి విడతలో 1.4 లక్షల మంది ప్రయాణికుల వార్షిక సామర్థ్యంతో అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత దాన్ని 15 మిలియన్ల వరకు పెంచేలా సౌకర్యాలు కల్పించనున్నారు. ఇక భవిష్యత్తులో ఈ విమానాశ్రయంలో కార్గో ఫెసిలిటీ కూడా ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. అయితే ఇప్పటికే ఈ ఎయిర్పోర్ట్ కోసం భూసేకరణ, విద్యుత్, నీరు, టెలిఫోన్ కనెక్టివిటీ కోసం ఈ ఏడాది జనవరిలో 54 కోట్లు విడుదల చేసింది. ఏడాది జనవరిలో క్రమంలో వీలైనంత త్వరగా పనులు చేపట్టేందుకు అధికారులు రెడీ అవుతున్నారు. జూన్ లేదా జూలైలో దగదర్తి ఎయిర్పోర్ట్ పనులకు శంకుస్థాపన చేయాలని భావిస్తున్నారు. ఈ మేరకు నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాంశు శుక్లా ప్రకటించారు.

## మచిలీపట్నం ఆస్పత్రిలో మంత్రి కొల్లు రవీంద్ర ఆకస్మిక తనిఖీలు



కృష్ణాజిల్లా, ఏప్రిల్ 21 : (ఇదినిజం ప్రతినిధి):మచిలీపట్నం సర్వజన ప్రభుత్వాస్పత్రిలో ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర మంగళవారం బైకుపై వచ్చి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పార్కింగ్ చేయకుండా అడ్డదిడ్డంగా ఉన్న వాహనాలను చూసి సెక్యూరిటీ విభాగంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇష్టం వచ్చినట్లుగా వాహనాలు పార్కింగ్ చేస్తుంటే సిబ్బంది ఏం చేస్తున్నారని మందలించారు. అనంతరం పలు విభాగాల్లో తనిఖీలు చేశారు. అలాగే, ఓపీ రిజిస్ట్రేషన్లను పరిశీలించి.. ఓపీలో చాలామంది రోగులు వేచి ఉండటంపై మంత్రి ఆరా తీశారు. కౌంటర్ల సంఖ్యను పెంచాలని సూపరింటెండెంట్‌కు మంత్రి ఆదేశించారు. ఓపీలో రోగులకు అందుతున్న వైద్యసేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు.

# నీతి ఆయోగ్ నివేదికలో పర్యాటకానికి పెద్దపీట



అమరావతి, ఏప్రిల్ 21 (ఇదినిజం ప్రతినిధి): నీతి ఆయోగ్ 'దివ్య భారత్' నివేదికలో ఏపీ పర్యాటకానికి పెద్దపీట వేసింది. ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగానికి జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది. ప్రకృతి అందాలను ఆస్వాదించాలంటే ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లాల్సిందేనని దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులకు నీతి ఆయోగ్ సూచించింది. ఏపీని ఒక పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ఉన్న కూటమి ప్రభుత్వానికి నీతిఆయోగ్ నివేదిక ఒక మైలురాయిగా నిలవనుంది. 13 పేజీల సమగ్ర నివేదికతో పాటు, 1:20 నిమిషాల నిడివి గల ప్రత్యేక వీడియో ద్వారా ఏపీ పర్యాటక గమ్యస్థానాలను ప్రపంచానికి నీతి ఆయోగ్ పరిచయం చేసింది. భవిష్యత్ అంతా పర్యాటకానిదేనని ఆకాంక్షించే సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పర్యాటక మంత్రి కందుల దుర్గేశ్‌లకు ఈ నివేదిక మరింత ఉత్సాహాన్నిచ్చింది. ఏపీలో ఏ నెలలో ఎక్కడికి వెళ్తే బాగుంటుందో వివరించింది. ఏపీని సందర్శించేందుకు అక్టోబర్ నుంచి ఫిబ్రవరి వరకు అత్యంత అనువైన సమయమని నీతి ఆయోగ్ సూచించింది. రాష్ట్రంలోని ప్రకృతి ప్రాంతాలు, ప్రసిద్ధ చారిత్రక కట్టడాలు, పురాతన కోటలు, సహజసిద్ధంగా ఏర్పడ్డ గుహలు, విశాల సముద్ర తీరం, ఆధ్యాత్మిక ప్రాంతాలు, ప్రఖ్యాతి గాంచిన స్థానిక వంటకాలు, సంప్రదాయ వస్త్రాలు, హస్త కళాకృతులు, బౌద్ధారామాలు, పర్యాటక ఉత్సవాలు, ఘనమైన వారసత్వం తదితర విశేషాలను నీతి ఆయోగ్ తన జాబితాలో వెల్లడించింది. కూచిపూడి, విలాసిని నాట్యాల వంటి సంప్రదాయ కళలకు ఏపీ కేంద్రమని, ఇక్కడి ఆత్మీయ ఆతిథ్యం పర్యాటకులను మంత్రముగ్ధులను చేస్తుందని నీతి ఆయోగ్ తన జాబితాలో అభివర్ణించింది. ప్రకృతి ఒడిలో అరకు వ్యాలీ, లంబసింగి, మారేడుమిల్లి, పాపికొండలు, కురుపాం అటవీ ప్రాంతాలు, నల్లమల్ల అడవులు, హార్సిలీ హిల్స్, కొల్లేరు, పులికాట్ సరస్సు, కోనసీమలకు చోటు దక్కింది. కొత్తపల్లి, రంప, తలకోన, ఎత్తిపోతల జలపాతాలు, కంభం చెరువు, కోనం, తాటిపూడి రిజర్వాయర్లకు నీతి ఆయోగ్ జాబితాలో స్థానం లభించింది. వన్యప్రాణి సంరక్షణ కేంద్రాల్లో తప్పనిసరిగా చూడాల్సిన వాటిలో కంబాలకొండ, కోరింగ మడ అడవులు, నేలపట్టు, ఉప్పలపాడు పక్షి సంరక్షణ కేంద్రాలు ఉన్నాయి. చారిత్రక యాత్రగా బొర్రా గుహలు, బెలూం గుహలు, ఉండవల్లి, మొగల్రాజపురం, ఉదయగిరి గుహలు చూడాలని వెల్లడించింది. గండికోట (గ్రాండ్ కాన్యన్ ఆఫ్ ఇండియా), కొండపల్లి కోట, చంద్రగిరి, గుత్తి కోటలు తప్పక సందర్శించాలని సూచించింది. రుషికొండ, సూర్యలంక, కొత్తపట్నం బీచ్‌లు, ఎర్రమట్టి దిబ్బలు, ఇటీవల గిన్నీస్ రికార్డుల్లోకెక్కిన 5 శతాబ్దాల నాటి తిమ్మమ్మ మర్రిమాను, కాకినాడ హోప్ ఐల్యాండ్‌కు స్థానం లభించింది. తిరుమల వేంకటేశ్వరస్వామి, శ్రీశైలం, విజయవాడ కనకదుర్గమ్మ, అన్నవరం, సింహాచలం, శ్రీకాళహస్తి, కాణిపాకం, విశాఖపట్నం అప్పికొండ శ్రీ సోమేశ్వర ఆలయం, పాలకొల్లు క్షీరారామ క్షేత్రం, మహానంది, యాగంటి, పరిటాల ఆంజనేయ స్వామి, రామతీర్థం ఆలయాలకు జాబితాలో చోటు దక్కింది. అమరావతి మహాచైత్య, బావికొండ బౌద్ధ స్మారకాలు, కడప పెద్ద దర్గా, నెల్లూరు బారా షాహిద్ దర్గా, గుంటూరు జేఎం బాప్టిస్ట్ చర్చి, చేబ్రోలు చర్చిలు ఈ జాబితాలో ఉన్నాయి.

## విద్యార్థులకు మరో విద్యా పథకం




విజయవాడ, ఏప్రిల్ 21 : (ఇదినిజం ప్రతినిధి):ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన 14వ వక్ఫ్ బోర్డ్ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఆయా అజెండాలపై ఏకగ్రీవంగా తీర్మానాలు ఆమోదించారు. ఈ మేరకు ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ ఓ ప్రకటన విడుదల చేశారు. ముస్లిం విద్యార్థులకు కార్పొరేట్ విద్య ఖర్చులను వక్ఫ్ బోర్డ్ భరిస్తుందని తెలిపారు. 'తాలీం ఏ హునర్' పేరుతో వక్ఫ్ బోర్డు ఇప్పటికే స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు నడుపుతోందని.. అదే పేరుతో ఈ విద్యా పథకం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ప్రతి సంవత్సరం 500 మందికి ఉచిత ఇంటర్మీడియట్ రెసిడెన్షియల్ విద్యను అమలు చేస్తామని వెల్లడించారు. రెసిడెన్షియల్ ఇంటర్మీడియట్ విద్యతో పాటు జేఈఈ మెయిన్స్, నీట్ కోసం ఉచిత శిక్షణ ఇప్పిస్తామని వివరించారు. మొదటి ఏడాది 250 మందితో ఈ పథకాన్ని ప్రారంభిస్తామని.. రెండో ఏడాది నుంచి ఏటా 500 మందికి ఉచిత విద్య అందజేస్తామని తెలిపారు. ట్యాలెంట్ టెస్ట్ ద్వారా ముస్లిం విద్యార్థులను ఎంపిక చేస్తామని అన్నారు. వక్ఫ్ బోర్డ్ ఆధ్వర్యంలో నాణ్యమైన ఉన్నత విద్యకు ప్రాధాన్యం కల్పిస్తామని చెప్పుకొచ్చారు. పదోతరగతి ఫలితాల తర్వాత ట్యాలెంట్ టెస్ట్ నిర్వహిస్తామని అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు.

ఈ నిజం
RNI Regd.No: APTEL/2012/45871
సాయంకాలం దినపత్రిక

## సంపాదకీయం

బుధవారం 22, ఏప్రిల్2026

# కోటా ముసుగు

మహిళా రిజర్వేషన్లను నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్)తో ముడిపెట్టి దేశ రాజకీయ చిత్రపటాన్ని తనకనుకూలంగా మార్చుకొని లబ్ధి పొందాలన్న బిజెపి కుట్రలను ప్రతిపక్షాలు వమ్ము చేయడం హర్షణీయం. 2023లో 106వ రాజ్యాంగ సవరణ ద్వారా పార్లమెంట్ ఆమోదించిన నారీ శక్తి విధాన్ అభియాన్ (మహిళా రిజర్వేషన్ చట్టం)కు సవరణనూ, డీలిమిటేషన్ కోసం 131వ రాజ్యాంగ సవరణ బిల్లును మోడీ ప్రభుత్వం గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టగా రెండు రోజుల సుదీర్ఘ చర్చ అనంతరం శుక్రవారం జరిగిన ఓటింగ్‌లో ఇండియా వేదిక, ప్రతిపక్షాల తిరస్కారంతో వీగిపోయింది. కంగు తిన్న బిజెపి తోక ముడిచింది. రెండు విడతల్లో పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు దాదాపు నెల రోజుల పాటు నిర్వహించినప్పుడు, సన్నద్ధంగా ప్రభుత్వం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఈ బిల్లులు కనీస ప్రస్తావనలో లేవు. అత్యంత గోప్యతతో వ్యవహరించింది. బిల్లు ప్రతులను కేవలం రెండు రోజుల ముందు ఎం.పి.లకు అందజేసింది. తమ కుయుక్తులు లోకానికి తెలీకుండా ఉండేందుకేనని అనంతర పరిణామాలు తేటతెల్లం కావించాయి. డీలిమిటేషన్ ద్వారా బిజెపికి రాజకీయంగా ప్రాబల్యం ఉన్న ఉత్తరాది, హిందీ రాష్ట్రాల్లో సీట్లు పెంచుకోవడం, చారిత్రకంగా బిజెపి బలహీనంగా ఉన్న దక్షిణాది, తూర్పు, ఈశాన్య బెల్ట్‌లో స్థానాల సంఖ్య కుదించడానికి మోడీ సర్కారు కుట్ర చేసిందని, దానికి మహిళా ఉద్ధరణ ముసుగు తొడిగిందని ప్రతిపాదిత బిల్లులతో అర్థమవుతుంది. లేకపోతే, 2023లో తానే తీసుకొచ్చిన మహిళా రిజర్వేషన్ చట్టం అమలును ఎవరు అడ్డుకున్నారు? అప్పుడు కూడా తదుపరి జనగణన ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేస్తామంది. ఆ ప్రతిపాదనపై ప్రతిపక్షాలు నిరసించాయి. ఇప్పుడున్న సీట్లకు 2024 నుంచే మహిళలకు రిజర్వేషన్లు అమలు చేసి ఉంటే మహిళలకు చట్టసభల్లో 33 శాతం ప్రాతినిధ్యం దక్కేది. 2021లో జనగణన జరగాల్సి ఉండగా పలు కారణాలతో వాయిదా వేసింది. ఇప్పుడు కలొచ్చి ఉలిక్కిపడ్డట్టు 2011 జనాభా ఆధారంగా మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ అని కొత్త పల్లవి ఎత్తుకుంది. ప్రస్తుతం జనగణనతో పాటు కుల గణన కూడా జరుగుతుంది. కొత్త లెక్కలొస్తే ఆ మేరకు ఎస్సి, ఎస్‌టి ప్రాతినిధ్యం పెరుగుతుంది. ఆ మేరకు సామాజిక న్యాయం జరుగుతుంది. ఇవేమీ పట్టించుకోకుండా వచ్చే ఎన్నికలనాటికి సీట్ల సంఖ్య పెంచుకొనే రంధిలో బిజెపి ఉందని పరిణామాలు తెలుపుతున్నాయి. సీట్ల పెరుగుదలలో రాష్ట్రాలకు అన్యాయం జరగదంటూ ప్రభుత్వం చేస్తున్న వాదన పచ్చి అబద్ధం, మోసం. 1971 జనాభా ప్రకారం లోక్‌సభ స్థానాల సంఖ్య నిర్ణయించబడి కొనసాగించబడుతోంది. ఎ.పి.తో పాటు దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణను విజయవంతంగా అమలు చేశాయి. ఉత్తరప్రదేశ్, బీహార్ వంటి చోట్ల జనాభా నియంత్రణ సరిగ్గా అమలు చేయలేదు. కాబట్టి 1971 నాటి దామాషాలో రాష్ట్రాలకు సీట్ల కేటాయింపు ఉండాలని జనాభాను తగ్గించిన రాష్ట్రాలు కోరడం న్యాయబద్ధం. సీట్లు తగ్గబోవంటూ ప్రధాని మోడీ, అమిత్‌షా హామీలు నోటి మాటలే తప్ప బిల్లులో పేర్కొనలేదు. మన రాష్ట్రానికి ఇంతగా అన్యాయం చేస్తున్న బిజెపికి, ప్రతిపాదిత బిల్లులకు ఇక్కడి అధికార టిడిపి, ప్రధాన ప్రతిపక్షం వైసిపి బేషరతుగా మద్దతివ్వడం ఈ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను చిదిమేయడమే! టిడిపి, వైసిపిలు బిజెపి వద్ద మరోసారి లొంగుబాటును ప్రదర్శించడం రాష్ట్రానికి ద్రోహం తలపెట్టడమే! రాజ్యాంగానికి, సమాఖ్య స్ఫూర్తికి, ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా, ఎలాంటి సంప్రదింపులూ లేకుండా, ఏకపక్షంగా, ప్రాంతీయ సమతుల్యతను కాలరాసే బిజెపి పన్నాగాలను వ్యతిరేకించిన ప్రతిపక్షాలను ఆ పార్టీలు తూలనాడటం అభ్యంతరకరం. లోక్‌సభలో మహిళా రిజర్వేషన్లను ఎవ్వరూ వ్యతిరేకించలేదు. కుట్రపూరిత డీలిమిటేషన్‌తో లింక్ పెట్టిన 131వ రాజ్యాంగ సవరణను తిప్పికొట్టాయి. మోడీ ప్రభుత్వం ఇంతకాలం కోల్డ్‌స్టోరేజిలో పెట్టిన మహిళా రిజర్వేషన్ చట్టం చెల్లుబాటుకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల ప్రారంభం రోజున గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. దాని ప్రకారం వచ్చే ఎన్నికల్లో మహిళలకు కోటా ఇవ్వొచ్చు. అందుకు పట్టుబట్టాల్సింది పోయి టిడిపి, వైసిపిలు బిజెపి పన్నిన వ్యూహంలో పడటం సరికాదు. మెజారిటీ లేకపోయినా బిల్లు తేవడంలోనే బిజెపి అసలు నైజం తెలుస్తుంది. బెంగాల్, తమిళనాడు ఎన్నికల్లో లబ్ధి పొందాలన్న కుట్ర దాగుంది. బిల్లు పాసైతే తమ మహిమ, కాకుంటే ప్రతిపక్షాలపై తప్పు వేయడం బిజెపికి అలవాటే. ప్రజలు, యావత్ మహిళాలోకం బిజెపి కుట్రలను చైతన్యంతో తిప్పికొట్టాలి.

# నయా ఉదారవాద పెత్తనం-విద్య

‘స్వాతంత్ర్యానంతరం కూడా మన దేశ సామాజిక, వేతో ప్రపంచంలో కొద్దిమంది ఇంగ్లీషు మాట్లాడే ఉన్నత తరగతుల వ్యక్తుల ఆధిపత్యం చాలాకాలం పాటు కొనసాగింది. స్థానికంగా ఎప్పటి నుంచో ఆధిపత్య వర్గాలుగా ఉంటూ స్థానిక భాషలను ఉపయోగించేవారిలో ఒక తరగతిలో దీనిపట్ల వ్యతిరేకత తలెత్తింది. తమను చిన్న చూపు చూస్తున్నారని, పక్కకు నెట్టివేస్తున్నారని వారిలో కలిగిన భావాలు వారిని భారతీయ జనతా పార్టీ వైపు మొగ్గేందుకు దోహదం చేశాయి.’... సామాజిక ఆలోచనాపరుల్లో కొందరిలో ఈ విధమైన అభిప్రాయం ఉంది. అంటే కొద్దిమంది ఇంగ్లీషు భాష మాట్లాడుతూ దేశ వ్యవహారాల మీద ఆధిపత్యం చెలాయిస్తున్న ఉన్నత వర్గాల వారిమీద తిరుగుబాటుకు బిజెపి ప్రాతినిధ్యం వహించగలిగింది అని అనుకోవాలి. ఈ అభిప్రాయంలో కొంత వాస్తవం ఉండవచ్చు కూడా. మన చర్చ కోసం ప్రస్తుతానికి ఈ వాదనతో మనమూ అంగీకరిద్దాం. కొద్దిమంది ఆంగ్లభాష మాట్లాడుతూ పెత్తనం చెలాయించేవారి ఆధిపత్యాన్ని బద్దలుకొట్టడానికి మార్గం విద్యను, ముఖ్యంగా ఉన్నత విద్యను ప్రజాస్వామీకరించడం. అప్పుడు చాలా ఎక్కువ మందికి నాణ్యత కలిగిన చదువు అందుబాటులోకి వస్తుంది. అప్పుడు కొద్దిమంది ఆధిపత్యం బలహీనపడిపోతుంది. ఇంతవరకూ అటువంటి నాణ్యత కల చదువుకు దూరంగా నెట్టబడ్డవారి భావోద్వేగాలను బిజెపి ఉపయోగించుకున్నప్పుడు ఆ పార్టీ నాణ్యత కల విద్యను అంతకంతకూ విస్తృతంగా ఎక్కువమంది ప్రాంతీయ భాషల వారికి అందుబాటులోకి తీసుకువచ్చే దిశగా చర్యలు తీసుకునివుండాలి. తన వైపు ఆకర్షించబడినవారికి అందుబాటులో ఉండేలా మరెన్నో నాణ్యత కలిగిన విద్యా సంస్థలను ప్రారంభించి వుండాలి. కాని బిజెపి ప్రభుత్వం ఈ పని మాత్రం చేయడం లేదు. దాని దృష్టి యావత్తూ నాణ్యత కల విద్యను నాశనం చేయడం మీదే ఉంది తప్ప విద్యను ప్రజాస్వామీకరించడం మీద లేనేలేదు. ఉన్నత విద్యారంగంలో ఉన్న కొద్దిపాటి నాణ్యత కల సంస్థల్లో జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం ఒకటి. దానిలో విద్యార్థులను చేర్చుకునే విధానం అన్ని తరగతులవారికీ అవకాశాలు కల్పించేదిగా ఉంది. అందుచేత అది కేవలం కొద్దిమంది ఉన్నత వర్గాల వారికి మాత్రమే కాక ప్రాంతీయ భాషలలో చదువుకున్నవారికి కూడా ఎక్కువ అవకాశాలు కల్పించగలిగింది. అటువంటి సంస్థలను ప్రోత్సహించడం పోయి, దానిని ధ్వంసం చేయడానికి పూనుకుంది బిజెపి ప్రభుత్వం. విద్యారంగాన్ని ప్రజాస్వామీకరించాలంటే అందుకు బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలి. కాని బిజెపి ప్రభుత్వం విద్యారంగానికి తన బడ్జెట్లలో పెద్ద మొత్తాల్లో కోతలు పెడుతోంది. విద్యను ప్రైవేటీకరించడం దాని లక్ష్యంగా ఉంది. ఆ ప్రైవేటు చదువు ఎంత ఖరీదైనదిగా అయిపోయిందంటే కొద్దిమంది ఉన్నత తరగతులకు చెందినవారు తప్ప తక్కిన సామాన్య తరగతుల నుంచి వచ్చిన విద్యార్థులకు ఆ విద్యాసంస్థల పొలిమేరల్లోకి కూడా అడుగుపెట్టగల స్థోమత లేకుండా పోయింది. గతంలో కొద్దిపాటి సంఖ్యలో మాత్రమే ఉన్నత విద్యాసంస్థలు ఉండేవి. అవి కొద్దిమంది ఉన్నత వర్గాల వారికి మాత్రమే నాణ్యత కల చదువును అందించేవి. ఇప్పుడు అటువంటివి మరికొన్ని వచ్చాయి. అవి కూడా కేవలం ఉన్నత వర్గాల వారికి మాత్రమే అందుబాటులో ఉంటున్నాయి. ఇవి తయారు చేస్తున్న ఉన్నతవర్గ మేథావులు గతంలోని వారికన్నా కొంత విభిన్నంగా ఉంటారు. కావాలనే అటువంటివారిని ఈ సంస్థల్లో తయారు చేస్తున్నారు. ఉన్నత విద్యకు దూరంగా నెట్టబడిన వర్గాలవారు ఎక్కువగా బిజెపి వైపు మొగ్గితే ఇప్పుడు బిజెపి మరింత కచ్చితో వారిని నాణ్యత కలిగిన ఉన్నత




విద్యకు మరింత దూరంగా నెట్టివేస్తోంది. స్వాతంత్ర్యానంతర కాలంలో కన్నా మరింత అన్యాయంగా వారి పరిస్థితి బిజెపి హయాంలో తయారైంది. విద్యారంగాన్ని ప్రజాస్వామీకరించే ఎజెండా అటకెక్కింది. ప్రభుత్వ విద్యాసంస్థలు నిధుల లేమితో కునారిల్లుతున్నాయి (వాటిలో చాలా కాలం నుంచీ నియామకాలు జరగకపోవడంతో అక్కడ బోధన దాదాపుగా జరగడమే లేదు). ఎక్కడైనా బోధనా సిబ్బందిని నియమిస్తే వారిని ఎంపిక చేయడానికి వారి సామర్థ్యం, అర్హతలు ప్రాతిపదికగా కాక వారు హిందూత్వ ఎజెండా పట్ల ఎంత విధేయతతో ఉంటారన్న ప్రాతిపదిక పాటించడం జరుగుతోంది. దానితోబాటు బోధనాంశాల్లోంచి చాలా ఎక్కువ భాగాలను తొలగించివేస్తున్నారు. అలా తొలగించడానికి విద్యావిషయిక ప్రమాణాలు ప్రాతిపదికగా లేవు (చాలా పాఠశాలల్లో మొఘల్ పాలనా కాలాన్ని చరిత్ర పాఠాల్లోంచి తొలగించివేశారు). దాంతో ప్రభుత్వ విద్యాసంస్థల విద్యా ప్రమాణాలు దారుణంగా పడిపోతున్నాయి. ఇక ప్రైవేటు విద్యా సంస్థల విషయాన్ని చూస్తే వాటిలో చాలా పేరు ప్రతిష్టలున్నవి, ఖరీదైనవి సైతం ఉద్యోగాల మార్కెట్ అవసరాలను తీర్చడమే ప్రధాన లక్ష్యంగా పని చేస్తున్నాయి తప్ప విద్యార్థులకు అవసరమైన విజ్ఞానాన్ని బోధించడం మీద కాని, వారిలో ఒక విమర్శనాత్మక దృక్పథాన్ని పెంపొందించడం మీద కాని దృష్టి పెట్టడమే లేదు. దాని ఫలితంగా దేశంలో విమర్శనాత్మక ఆలోచనా ధోరణి నాశనం అయిపోతోంది. దానర్థం మొత్తం విద్యంతా నాశనం అయిపోతోందని మౌలికంగా గ్రహించాలి. ఇంగ్లీషు మాట్లాడే కొద్దిమంది బడా బాబులను మాత్రమే తయారు చేసే విద్యా విధానాన్ని ఇంతకు ముందున్న ప్రభుత్వాలు అమలు చేశాయని, అత్యధిక ప్రజానీకాన్ని నాణ్యత కల విద్యకు దూరం చేశాయని చెప్పి మద్దతు కూడగట్టుకున్న బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యను ప్రజాస్వామీకరించే బదులు మొత్తం విద్యా వ్యవస్థనే నాశనం చేసే విధంగా ఎందుకు వ్యవహరిస్తోంది? ఈ ప్రశ్నకు సమాధానం నయా ఫాసిజంలో ఉండే ప్రాథమికమైన స్వభావంలో ఉంది. కొద్దిమందికి మాత్రమే ఆధిక్యత ఉందంటూ ప్రజల్ని కూడగట్టుకోవడం, ఆ తర్వాత ఆ కొద్దిమంది ఉన్నత తరగతులకు మాత్రమే అనుకూలంగా వ్యవహరించడం నయా ఫాసిజం లక్షణం. దేశంలో కొద్దిమందిగా ఉన్న గుత్తపెట్టుబడిదారుల కోసం మాత్రమే పని చేయడం ఫాసిస్టు, నయా ఫాసిస్టు శక్తుల స్వభావం. అంటే బొత్తిగా నిజాయితీ లేకుండా వ్యవహరించడమే నయా ఫాసిజపు మౌలిక విధానం. 1930ల నాటి జర్మన్ ఫాసిజం తన సిద్ధాంతాన్ని ''జాతీయ సోషలిజం'' అని ప్రకటించుకుంది. బడా పెట్టుబడిదారులతో చాటుమాటుగా కుమ్మక్కు అవుతూనే, బైటకు మాత్రం వారి మీద కారాలూ మిరియాలూ నూరింది. ఒకసారి అధికారం రాగానే బహిరంగంగానే అదే బడా పెట్టుబడిదారులతో లింకులు పెంచుకుంది. అంతవరకూ అదే వర్గం మీద విరుచుకుపడిన ఫాసిజం ఒక్కసారి ఇలా నిజస్వరూపాన్ని బైట పెట్టగానే, దానిని ప్రశ్నించిన మద్దతుదారులనందరినీ కట్టగట్టుకుని అంతం చేసింది. "విచ్చుకత్తుల రక్తపాతపు రాత్రి"గా ఆ సంఘటన చరిత్రలో నమోదైంది. ఇప్పుడు మన దేశంలో విద్యారంగంలో అదే తరహా నయవంచన అమలౌతోంది. ఇక్కడ ఒక ప్రశ్న తలెత్తుతుంది. గుత్త పెట్టుబడిదారీ వర్గం కోరిన ఎజెండాను మాత్రమే బిజెపి అమలు చేస్తున్నప్పుడు విద్యా రంగాన్ని నాశనం చేయాలని గుత్త పెట్టుబడిదారీ వర్గం ఎందుకు కోరుకుంటోంది? అసలు ఇప్పుడు విద్యారంగంలో నాశనం అవుతున్నది ఏమిటి? ప్రస్తుతం సాంకేతిక విద్య, నైపుణ్యం నేర్పడం అనేది ఉరుకులు, పరుగులమీద కొనసాగుతోంది. అదే సమయంలో సమాజం గురించి, దాని నడక గురించి ఎటువంటి పరిజ్ఞానాన్నీ కల్పించడం లేదు. ఇప్పుడు ఉనికిలో ఉన్న వ్యవస్థ గురించి భజన చేయడం తప్ప సమాజంలో జరుగుతున్న పరిణామాలను విమర్శనాత్మకంగా ప్రశ్నించడానికి విద్యా వ్యవస్థలో చోటు లేకుండా పోతోంది. అలా ప్రశ్నించడం పట్ల కన్నెర్ర చేస్తున్నారు. గుత్త పెట్టుబడికి నైపుణ్యం ఉన్న కార్మికులు కావాలి. ఆ అవసరాన్ని తీర్చడానికే ప్రైవేటు సంస్థలు పని చేస్తున్నాయి. కాని గుత్త పెట్టుబడికి సామాజిక చైతన్యం అంటే ఎంతమాత్రమూ సహించదు. సామాజిక చైతన్యం అంటేనే ప్రస్తుత స్థితిగతులను విమర్శనాత్మకంగా పరిశీలించడం, వాటిని ఏ దిశగా, ఎలా మార్చాలా అన్నది చర్చించడం. అందుచేత దానిని అత్యంత ప్రమాదకరమైనదిగా గుత్త పెట్టుబడిదారీ వర్గం పరిగణిస్తుంది. ప్రముఖ మార్క్సిస్టు మేథావి పాల్‌బరన్ ఒక సందర్భంలో "మేథావులు" వేరు, "తెలివికల కార్మికులు" వేరు అంటూ ఒక తేడాను సూచించారు. గుత్త పెట్టుబడి పెత్తనం కింద ఉన్నత విద్యా సంస్థలు నడుస్తున్న కాలంలో అవి "మేథావులను" తయారు చేసేబదులు "తెలివైన కార్మికులను" మాత్రమే తయారు చేస్తాయి. ఈ "తెలివైన కార్మికులు" గుత్త పెట్టుబడి అవసరాల మేరకు మాత్రమే నడుచుకుంటారు. అదే "మేథావు"లైతే ప్రజల ప్రయోజనాల గురించి ఆలోచిస్తారు. ఆ ప్రజానీకం నిజమైన స్వేచ్ఛ పొందే మార్గాలను చూపిస్తారు. ఈ రెండు రకాల వారి మధ్య ఉన్న కీలకమైన తేడా ఏమిటంటే విమర్శనాత్మకంగా సమాజాన్ని పరిశీలించడం. ఈ విమర్శనాత్మక చైతన్యాన్ని చంపేయడమే గుత్త పెట్టుబడిదారులకు అవసరం. అందుచేత వాళ్ళ హయాంలో నడిచే విద్యా సంస్థలకు విమర్శనాత్మక చైతన్యాన్ని కాలరాయడమే ప్రధాన లక్ష్యంగా ఉంటుంది. మన దేశంలో నయా ఉదారవాద విధానాలను అమలు చేయడం మొదలు పెట్టడంతోబాటే విద్యా వ్యవస్థను ధ్వంసం చేయడం అనేది మొదలైపోయింది. వాస్తవానికి నయా ఉదారవాదానికి అదే ప్రధాన ఎజెండాగా ఉంది. వైద్య సేవలను, విద్యను ప్రైవేటీకరించడం నయా ఉదారవాద విధానాలలో చాలా ముఖ్యమైనది. ఇక్కడ విద్య ప్రైవేటీకరణ అంటే అంతవరకూ ప్రభుత్వం ద్వారా లభించే ఒకానొక వస్తువు ఇప్పుడు ప్రైవేటురంగం ద్వారా పొందడమే అని భావించడం తప్పు. విద్యను ప్రైవేటీకరించడం అంటే ఆ విద్య అనే వస్తువు స్వభావాన్నే పూర్తిగా మార్చివేయడం అని గ్రహించాలి (ఎప్పటి నుంచో సేవా దృక్పథంతో స్థాపించబడి నడుస్తున్న పాత విద్యా సంస్థలు మాత్రం దీనికి మినహాయింపు). విద్య ప్రైవేటీకరించబడడం అంటే లాభాలను తెచ్చిపెట్టే సరుకును ఉత్పత్తి చేయడం. అలా వచ్చిన లాభాలను తిరిగి అదే విద్యా సంస్థల్లో పెట్టుబడులుగా పెట్టవచ్చు. అంతమాత్రాన ఆ విద్యా సంస్థల స్వభావం మారిపోదు. అవి లాభాల కోసం చదువును ఒక సరుకుగా అమ్ముకునే సంస్థలుగానే ఉంటాయి. ఒకసారి విద్య నేర్పడం అన్నది సరుకు అయిపోయాక, అలా నేర్పడం ద్వారా ఉత్పత్తి అయ్యేవి (చదువు పూర్తి చేసుకున్నవారు) కూడా సరుకులుగానే మార్కెట్లోకి అడుగుపెడతాయి. వాళ్ళు పొందిన జ్ఞానాన్ని ఉపయోగించి ప్రజలకు సేవ చేయడం అనే లక్ష్యం పోయి, పూర్తిగా స్వప్రయోజనాల కోసమే పని చేయడం, స్వంతం గురించి మాత్రమే ఆలోచించడం, మరింత ఎక్కువ ఖరీదుకు తమ శ్రమను కొనగలిగేవారికి తమను తాము ఎలా అమ్ముకోవడమా అని వెంపర్లాడడం వారి లక్షణాలుగా ఉంటాయి. ఆ విధంగా విద్యా వ్యవస్థ స్వభావంలోనే మౌలికమైన మార్పు వస్తుంది. విద్యారంగం నుంచి విమర్శనాత్మక దృష్టి అనేది నిష్క్రమిస్తుంది. నయా ఫాసిజం ఈ పరిస్థితిని మరింత ముందుకు కొనసాగిస్తుంది. నిజానికి నయా ఉదారవాద వ్యవస్థ నడకే అంతిమంగా నయా ఫాసిజానికి దారి తీస్తుంది. నయా ఉదారవాద విధానాల ఫలితంగా ఆదాయాల్లో, సంపదలో అసమానతలు చాలా తీవ్రంగా పెరిగిపోతాయి. తమ వద్ద సంపద అపరిమితంగా పోగుబడినా, దానిలో అతి కొద్ది భాగాన్నే వాళ్ళు ఖర్చు చేయగలుగుతారు. కనుక సమాజంలో సరుకులు కొనగలిగే శక్తి సంపద కేంద్రీకరణ ఫలితంగా తగ్గిపోతూ వుంటుంది. అందువలన అధికోత్పత్తి సంక్షోభం, ఆర్థిక మాంద్యం తలెత్తుతాయి. దానితోబాటే నిరుద్యోగమూ తీవ్ర స్థాయికి చేరుతుంది. ఇటువంటి పరిస్థితి వచ్చినప్పుడే నయా ఉదారవాదానికి నయా ఫాసిజంతో దోస్తీ అవసరం అవుతుంది. ఆ దోస్తీ ద్వారా తన ఆధిపత్యాన్ని కొనసాగించాలని గుత్తపెట్టుబడి కోరుకుంటుంది. అది నయా ఫాసిజం అధికారంలోకి రావడానికి దారి తీస్తుంది. నయా ఉదారవాద విధానాల ఫలితంగా ప్రారంభమైన విద్యావ్యవస్థ విధ్వంసాన్ని నయా ఫాసిజం మరింత పకడ్బందీగా కొనసాగిస్తుంది. ప్రభుత్వ రంగంలోని విద్యా సంస్థలకు నిధులు లేకుండా ఎండబెట్టిన పరిస్థితితోబాటు ఆ విద్యార్థుల మెదళ్ళలో హిందూత్వ మట్టిగడ్డలను ఎక్కించడం మొదలౌతుంది. ప్రశ్నించడం అప్పుడు ఏకంగా నేరమే అవుతుంది. ప్రభుత్వ ఆధ్వర్యంలోని సంస్థల్లోనూ అదే పరిస్థితి తలెత్తుతుంది. గత ప్రభుత్వాల పాలనలో కొద్దిమంది ఇంగ్లీషు భాష మాట్లాడగలిగిన బడాబాబుల్ని తయారు చేయడానికి మాత్రమే విద్యావ్యవస్థ పని చేసిందంటూ నిప్పులు చెరిగిన నయా ఫాసిస్టులు ఆ బడా బాబుల పెత్తనాన్ని లేకుండా చేస్తారా అంటే అటువంటిదేమీ లేదు.

**ప్రభాత్ పట్నాయక్**

## తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పటిష్ట భద్రతా చర్యలు.

తిరుపతి. (ఇది నిజం ప్రతినిధి)తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్ సుబ్బరాయుడు ఐపిఎస్., గారి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు పటిష్టమైన భద్రతా చర్యలను చేపట్టారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ముఖ్యంగా రాత్రి సమయంలో నైట్ బీట్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి, ప్రతి ప్రాంతంలో పోలీసుల పహారాను పెంచారు. ఇందులో భాగంగా రహదారులపై విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులపై ప్రత్యేక నిఘా ఉంచి, ఎలాంటి అక్రమ కార్యకలాపాలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. అదేవిధంగా హైవేలతో పాటు నగరాలు, గ్రామాలకు ప్రవేశించే మార్గాల్లో కూడా ప్రత్యేక చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి, వాహనాల రాకపోకలను సమగ్రంగా తనిఖీ చేస్తున్నారు. ఈ చర్యల ద్వారా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపడుతున్నారు. జిల్లా ప్రజలు పోలీసులకు సహకరించి, అనుమానాస్పద విషయాలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రజల భద్రతే పోలీసుల ముఖ్య లక్ష్యమని అధికారులు స్పష్టం చేశారు.







## అంధత్వ నిర్మూలనే ధ్యేయంగా ఎం.వి.రావ్ ఫౌండేషన్ పనిచేస్తుందని ఆ సంస్థ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ

చిట్టమూరు. (మం)(ఇది నిజం ప్రతినిధి)చిట్టమూరు మండలం పరిధిలోని గుణపాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో గత రెండు రోజుల క్రితం కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసి అందులో దృష్టిలోపం ఉన్న వారిని గుర్తించి వారికి అతి తక్కువ ధరకు కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఎం.వి రావు ఫౌండేషన్ గూడూరు నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి దృష్టిలోపం ఉన్నవారికి కంటి అద్దాలు, కంటిలో శుక్లాలు పొరలు ఉంటే వారికి నెల్లూరు వాసన్ ఐ కేర్ లో కంటి ఆపరేషన్లు నిర్వహించి అందత్వ నివారణ గేయంగా పనిచేస్తుందని అదేవిధంగా మరణానంతరం ఎవరైనా నేత్రాలు దానం చేస్తే వారి వివరాలను కూడా జిల్లా అందత్వ నివారణ సంస్థకు అందజేస్తుందని ఆయన తెలిపారు. అనంతరం గుణపాడు గ్రామంలో దృష్టిలోపం ఉన్న 25 మందికి కంటి అద్దాలను లీలా మోహన్ కృష్ణ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ కార్యదర్శి ఎం విజయలక్ష్మి గ్రామస్తులు పాల్గొన్నారు.





## సూళ్లూరుపేట హోలీ క్రాస్ సర్కిల్(బ్లాక్ స్పాట్) వద్ద కలెక్టర్, ఎస్పీ,ఎమ్మెల్యే క్షుణ్ణంగా తనిఖీ

సూళ్లూరుపేట అర్బన్ (ఇది నిజం ప్రతినిది) తిరుపతి జిల్లా సూళ్లూరుపేట జాతీయ రహదారి హోలీ క్రాస్ సర్కిల్ వద్ద రోడ్డు భద్రత – బస్సు యాత్ర లో భాగంగా జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్, జిల్లాఎస్పి సుబ్బరాయుడు స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ జిల్లా అధికారులు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ క్షుణ్ణంగా తిరిగి పరిశీలించారు. సూళ్లూరుపేట హోలీ క్రాస్ సర్కిల్ నందు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నందువలన ప్రమాదాలను అరికట్టేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు, శాశ్వత మార్గాలను చూడాలని హైవే అధికారులకు తెలియజేశారు. సూళ్లూరుపేట హోలీ క్రాస్ సర్కిల్ నందు నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని ఈ ప్రమాదాలను అరికట్టేందుకు శాశ్వత పరిష్కారం చూపాలని కలెక్టర్ కు ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తెలియజేశారు. అనంతరం తిరుపతి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 34 బ్లాక్ స్పాట్లను గుర్తించడం జరిగిందని అక్కడ రోడ్డు ప్రమాదాల భద్రత ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి అక్కడ అవసరమైన రోడ్డుకు సంబంధించిన వాటిపై చర్యలు తీసుకునే విధంగా ఈ బస్సు యాత్రను చేయడం జరిగిందని, హోలీ క్రాస్ జంక్షన్ కు సంబంధించి ఈ ప్రాంత ప్రజలు కోరినట్టు శాశ్వత పరిష్కారం చూపడం జరుగుతుందని, దీనికి సంబంధించిన పనులను ఆరు నెలలలో పూర్తి చేయడం జరుగుతుందని కలెక్టర్ వెంకటేశ్వర్ తెలియజేశారు.




## తిరుపతి లో జరిగే ఏఐటీయుసి18 వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు కొల్లపాటి శ్రీనివాసులు**

సూళ్లూరుపేట అర్బన్ (ఇది నిజం ప్రతినిధి) తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం, సూళ్లూరుపేటలో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటియుసి 18 వ రాష్ట్ర మహాసభలను పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా జరుగు బైక్ ర్యాలీలో భాగంగా సూళ్లూరుపేట ఏఐటియుసి కార్యాలయం నుండి పట్టణ పురవీధులలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు కొల్లపాటి శ్రీనివాసులు మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ యావత్ కార్మిక లోకం ఉద్యమ బాట పట్టిందని ఈ నేపథ్యంలోనే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని, కనీస వేతనం 26 వేల రూపాయల అందించాలని, మహిళలకు పని ప్రదేశాల్లో కనీస ప్రత్యేక సౌకర్యాలను కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనె తదితర డిమాండ్లతో సుదీర్ఘకాలం పోరాడుతున్న ఎఐటియుసి 18వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహాసభలు ఈనెల 26 నుండి 28వ తారీకు వరకు తిరుపతి పట్టణంలో జరుగునున్నాయని ఈ మహాసభలు జయప్రదం చేయాలనీ కోరుతూ ప్రతి కార్మికుడు కలిసి రావాలని పిలుపునిచ్చారు. అలాగే ఈ నెల 26న తిరుపతి ఇందిరా మైదానంలో జరుగు భారీ ప్రదర్శన బహిరంగ సభకు వేల మంది కార్మిక లోకం తరలిరావాలని కోరారు. ఈ మహాసభలలో కార్మిక సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణను ఏఐటియుసి ప్రకటించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి ఇలప నాగేంద్రబాబు, నాయకులు రమణయ్య, ఆనంద్, బాలయ్య, బాలు, జి శ్రీనివాసులు, దశరథ, కళ్యాణ్, నాగరాజు, పాలెయ్య, గుణ తదితరులు పాల్గొన్నారు.



## ఊటుకూరు పెద్దపాళెం కాపులుగా ఎంపికైన మత్స్యకార పెద్దలకు ఘన సన్మానం.

**– కాపులుగా ఎంపికైన మత్స్యకార పెద్దలకు అభినందనలు.**
**– ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

నెల్లూరు (ఇదినిజం ప్రతినిధి ):విడవలూరు మండల పరిధిలోని ఊటుకూరు పెద్దపాళెం మత్స్యకార గ్రామ పెద్దలలు తమ నూతన నాయకత్వాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ మత్స్యకార సంఘం పెద్ద కాపుగా ఆడంగారి కనకయ్య, నడిం కాపుగా కొండూరు ఏడుకొండలు, చిన్న కాపుగా కొండూరు అమరేంద్ర, మరియు క్యాషియర్‌గా పాపారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు మరో ఆరుగురు మత్స్యకార ప్రముఖులను గ్రామ పెద్ద మనుషులుగా సంఘం సభ్యులు ఎంపిక చేశారు. ఈ నేపథ్యంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మత్స్యకార నాయకులు నెల్లూరు నగరం మాగుంట లేఅవుట్‌లోని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ని వారి క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కాపులు మరియు మత్స్యకార పెద్దలకు అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి మత్స్యకార పెద్దలకు పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు నూతన కార్యవర్గం మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి వారి ఆర్థికాభివృద్ధికి అంకిత భావంతో కృషి చేయాలని సూచించారు. మత్స్యకారులకు ప్రభుత్వం నుండి అందాల్సిన సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా కృషి చేస్తానని మత్స్యకార నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాపులతో పాటు పలువురు మత్స్యకార నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.





## సాంబ చిన్నయ్య కుటుంబాన్ని కలిసి పరామర్శించిన మాజీ డి.వి.ఎం.సి సభ్యులు.



తిరుపతి (ఇదినిజం ప్రతినిధి ):తిరుపతి జిల్లా (బుచ్చినాయుడు కండ్రిగ మండల కేంద్రం), సత్తివేడు నియోజకవర్గం పరిధిలోని నీర్పకోటకు చెందిన విద్యుత్ షిఫ్ట్ ఆపరేటర్ సాంబ చిన్నయ్య గత శుక్రవారం విధినిర్వహణలో ఉంటూ విద్యుత్ ఘాతంతో మృతి చెందిన సంఘటనపై ఇద్దరు అగ్రకులాలకు చెందిన వారిని కేసులో నుంచి తొలిగించినారు. ఈ ఘటనతో కుటుంబంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో విషయం తెలుసుకున్న ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు కొప్పాల రఘు, తిరుపతి జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు దాసరి వెంకటేశ్వర్లు సాంబ చిన్నయ్య కుటుంబాన్ని కలిసి పరామర్శించి దళితుడైన సాంబ చిన్నయ్యకు సంతాపం తెలిపారు. వారి వెంట ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ పరిరక్షణ కమిటీ నెల్లూరు నగర అధ్యక్షురాలు సిహెచ్ నాగమణి, జిల్లా కమిటీ నాయకులు జ్యోతి పెంచలయ్య, ఎ. రాజేశ్ మరియు బాధిత కుటుంబ సభ్యులు పురుషోత్తం, దామోదరం, శ్రీనివాస తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామకంలో ఒకరికి ఉద్యోగ నియామక ఉత్తర్వులు జారీ.



**జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**

నెల్లూరు, ఏప్రిల్ 21 : (ఇదినిజం ప్రతినిధి ):కారుణ్య నియామకం కింద ఒకరికి ఉద్యోగ నియామక ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మంగళవారం తన చాంబర్‌లో అందజేశారు. భారత ఆర్మీలో హవల్దార్‌గా పనిచేస్తూ మృతి చెందిన ఎం. ప్రసాద్ సతీమణి ఆర్. సుశీలకు విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖలో ఆఫీస్ సబార్డినేట్‌గా నియామక ఉత్తర్వులను అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మృతి చెందిన ఉద్యోగుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తూ కారుణ్య నియామకాల ద్వారా ఉపాధి అవకాశాలను కల్పిస్తుందన్నారు. ఉద్యోగాలు పొందిన అభ్యర్థులు తమ విధులను అంకితభావంతో నిర్వహించాలని సూచించారు.

## ఉపాధ్యాయుడు రాజబాబు పదవీ విరమణ





లిచేజర్ల (ఇదినిజం ప్రతినిధి కామంచి హజరత్ )సొంత ఊరు అయిన సూరాయ పాలెం గ్రామానికి చెందిన దామినేని రాజబాబు సుదీర్ఘకాలంగా 37 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగిగారు. ప్రస్తుతం చేజర్ల మండలంలోని కొలపనాయుడు పల్లి లో ఉపాధ్యాయ వృత్తుల కొనసాగుతున్నారు. అయితే ఇవాళ ఆయన పదవి విరమణ చేయడం జరిగింది. ఉపాధ్యాయ వృత్తిలో ఎంతో సంతోషంతో పని చేశానని అన్నిటికంటే ఉత్తమమైన ఉద్యోగం ఉపాధ్యాయ వృత్తిని ఎందుకంటే ఎంతోమంది విద్యార్థులను మంచి విద్యాబోధనలో వారికి అందించి వారిని ఒక ఉన్నత స్థాయిలో చూడాలన్నదే ఉపాధ్యాయుడు తపన అని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. విద్యార్థులు ప్రతి ఒక్కరూ విద్యను నేర్చుకొని భవిష్యత్తులో మంచి మంచి ఉద్యోగాలు చేస్తూ తోటి విద్యార్థులకు అండగా ఉండాలని రాబోయే తరాలకు ఒక దిక్సూచేలాగా మీరు తయారవ్వాలని వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు ఇందిరా మరియు మస్తానయ్య యుటిఎఫ్ నాయకులు మాదాల రవిబాబు తోటి ఉపాధ్యాయులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా సత్కరించడం జరిగినది.

# రెవిన్యూ స్టాంపులు సంతకాలు ఫోర్జరీ చేస్తే చర్యలు లేవి

## పెరుమాళ్ళపాడులో తలపనేని జయంతులు నకిలీ డి.పట్టాలు సృష్టిస్తే చర్యలుండవా..

## రాజకీయ నాయకులు దొంగ పట్టాలు సృష్టిస్తే వదిలేస్తారా

## మండల మేజిస్ట్రేట్ స్టాంపు సంతకం ఫోర్జరీ చేస్తే చోద్యం చూస్తారా

## 2025 నవంబర్ 23న నెల్లూరు జిల్లా కలెక్టరేట్ లో గ్రామస్తులు ఫిర్యాదు

## తక్షణమే అతనిపై చర్యలు తీసుకోవాలని పెరుమాళ్ళపాడు గ్రామస్తులు డిమాండ్






2025 నవంబర్ 23న పాత పోటో

చేజర్ల (ఇదినిజం ప్రతినిధి-కామంచి హాజరత్)నెల్లూరు జిల్లా చేజర్ల మండలంలోని పెరుమాళ్ళపాడు గ్రామానికి చెందిన తలపనేని జయంతులు అనే వ్యక్తి డి నమూనా పట్టా పేరుతో దొంగ కాగితాలు సృష్టించి ఇంటింటికి సరఫరా చేస్తున్నాడంటూ పెరుమాళ్ళపాడు గ్రామస్తులు గతంలో 2025 నవంబర్ 23వ తేదీన నెల్లూరు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించడం జరిగినది.ఆ సమయంలో మీడియా ముఖంగా గ్రామస్తులు మాట్లాడుతూ ప్రజలను మోసం చేస్తూ మాయ మాటలు చెబుతూ నకిలీ పట్టాలు సృష్టించి సర్పంచి ఎన్నికలలో నన్ను గెలిపిస్తే మీకు పొలం పట్టాలు అందజేస్తానని మోసపూరితమైన మాటలు చెప్పి ప్రభుత్వ రెవిన్యూ కి సంబంధించిన స్టాంపులు సంతకాలు దొంగవి సృష్టించి ప్రజలను మభ్య పెట్టడం జరిగినది.ఈ విషయమై గతంలో పలు ప్రముఖ దినపత్రికలలో దొంగ పట్టాలపై విచారణ జరపాలని అతనిపై చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున కథనాలు రాయడం జరిగినది.అయితే అప్పటినుండి ఇప్పటివరకు ప్రభుత్వ రెవెన్యూ కార్యాలయానికి సంబంధించిన దొంగ స్టాంపులు సంతకాలు సృష్టించి ఫోర్జరీ చేసి నకిలీ పట్టాలను సృష్టించి పేద ప్రజలను మోసం చేసి వారికి పంచడం ఇది చాలా కఠినమైన చర్యగా భావించాలని అప్పట్లో గ్రామస్తులు పెద్ద ఎత్తున ఖండించడం జరిగినది.అయితే ఈ తతంగం అంతా పెద్దపెద్ద బడా నాయకుల కనుసన్నల్లో ఆయనకు ఎలాంటి సమస్యలు లేకుండా అధికారులను ప్రలోభ పెట్టి అతనిపై చర్యలు లేకుండా కాలయాపన చేయడం జరిగినది. ప్రస్తుతం గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రభుత్వ అధికారులపై మండి పడుతున్నారు.ఇంత పెద్ద మోసం చేసిన ఇతనిని కటకటాల వెనుక నెట్టకుండా అతనికి రక్షణగా ఉంటున్న నాయకులు గానీ అధికారులు అయితేనేమి అతనిపై చర్యలు తీసుకోకుండా ప్రజలను మోసం చేయడం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని వారు అధికారులపై మండిపడ్డారు. ఏది ఏమైనా పూర్తిస్థాయిలో విచారణ జరిపిన కూడా నిజమని నిర్ధారణ తేలినా కూడా అతనిపై ఎటువంటి చర్యలు లేకపోవడం ప్రభుత్వం పట్ల ప్రజలకు పూర్తిగా విశ్వాసం కోల్పోవడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు.రెవెన్యూ కార్యాలయపు పత్రాలు సృష్టించడం అంటే అతను ఇంకా ఏదైనా చేయగలరని అతనిపై చర్యలు తీసుకోవాలంటూ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.నకిలీ పట్టాలు సృష్టించడం నేరం కాదా అటువంటి నేరం చేసిన వారికి రక్షణ ఇవ్వడం అతనిని వెనకేసుకు రావడం ఎంతవరకు సబబు అని ప్రశ్నిస్తున్నారు.ఇది ఇలాగే కొనసాగితే పెద్ద ఎత్తున ఎంతోమంది ఇలాంటి వాటికి పాల్పడితే భవిష్యత్తులో రెవిన్యూ కార్యాలయాలపై పూర్తిగా నమ్మకం పోతుందని వారు ప్రభుత్వ అధికారులపై మండిపడ్డారు. ఎందుకు అతనిపై చర్యలు తీసుకోవడం లేదు ప్రభుత్వ అధికారులు తెలపాలని వారు పేర్కొన్నారు.నకిలీ పట్టాలు సృష్టించి పేదలకు ఇస్తున్నాడని తెలిసిన నిర్ధారణ అయినా చర్యలు మాత్రం శూన్యంగా కనిపించడం పలు విమర్శలకు దారితీస్తుంది.

జయంతులు నాయుడు తెలుగుదేశం పార్టీలో మండల ప్రధాన కార్యదర్శిగా ఉండటం తెలుగుదేశం పార్టీకే చెడ్డ పేరు అని పూర్తిగా అతనిని మండల కమిటీల నుండి తొలగించాలని ఇలాంటి వ్యక్తులు తెలుగుదేశం పార్టీలో ఉంటే పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని వారు ఈ సందర్భంగా తెలిపారు.అతని పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.వెంటనే అతనిపై చర్యలు తీసుకుంటే ప్రభుత్వ అధికారులపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉంటుందని పేర్కొన్నారు.గ్రామస్తుల ఆవేదనను అర్థం చేసుకొని ప్రజలను మోసం చేసే ఇలాంటి వ్యక్తులకు భవిష్యత్తులో ఇది ఒక గుణపాఠం కావాలని వారు డిమాండ్ చేశారు.

# విఆర్ హై స్కూల్ పై వైఎస్సార్సీపీ విమర్శలను తిప్పికొట్టిన ....

## డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్.



నెల్లూరు (ఇదినిజం ప్రతినిధి ):నెల్లూరు నగరంలోని వి ఆర్ హై స్కూల్ గ్రౌండ్స్ లో మంగళవారం ఉదయం డిప్యూటీ మేయర్ విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి నీతి మాలిన రాజకీయాలు చేస్తున్నాడు. మంత్రి నారాయణ కు వస్తున్న జనాదరణ చూసి ఓర్వలేక దుర్మార్గపు ఆరోపణలు చేస్తున్నారు. నిరుపేద పిల్లల బంగారు భవిష్యత్తుకోసం 20 కోట్ల సీఎస్ఆర్ నిధులతో వీఆర్సీ ని అంతర్జాతీయ ప్రమాణాలతో సిద్ధం చేసారు. ఏడాది కాలంగా దాని నిర్వహణ కోసం మంత్రి కుటుంబం రెండున్నర కోట్లు ఖర్చు చేసింది. పిల్లలకు అవసరమైన సదుపాయాలను మంత్రి కూతురు షరణి ఎప్పటికప్పుడు సమకూరుస్తున్నారు. కార్పొరేషన్ పరిధిలోని పేద విధ్యార్థులకోసం మంత్రి కుటుంబం 10 వేల సైకిళ్ళు సిద్ధం చేస్తోంది. ఉచితంగా పంపిణీ చేయనున్నారు. సేవా గుణంలో ముందున్న మంత్రి నారాయణపై అసత్య ఆరోపణలు చేయటం సిగ్గు చేటు. విద్యాసంస్థల ద్వారా ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి కోట్లు సంపాదించాడు. ఆయన వొంతుగా మంత్రితో సేవలో పోటీ పడితే బాగుంటుంది. రాజకీయాన్ని రాజకీయంగా చేయండి. ప్లాంటేషన్ పాలిట్రిక్స్ ఇప్పటికైనా మానండి. మొక్కే కదా అని మీరు పీకేస్తే చూస్తూ ఊరుకోవాలా. అభివృద్ధి నిరోధకులపై కేసులు పెడితే తప్పా. ప్లాంటేషన్ కి సంబంధించి ఏ వివరాలు కావాలన్నా పక్కాగా ఇస్తాము. చంద్రశేఖర్ రెడ్డి నీ తీరు మార్చుకోక పోతే రాజకీయంగా తీవ్రంగా నష్టపోక తప్పదు విమర్శించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కర్తం ప్రతాప్ రెడ్డి, కిన్నెర మాల్యాద్రి, రామకృష్ణ, రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ కపిర శ్రీనివాసులు, పిట్టి సత్యనాగేశ్వర రావు, మైనారిటీ నేత మైనుద్దీన్, నగర అధ్యక్షులు మామిడాల మధు, 9వ డివిజన్ క్లస్టర్ ఇంచార్జ్ కువ్వారపు బాలాజీ, 10వ డివిజన్ క్లస్టర్ ఇంచార్జ్ తిరుమల నాయుడు,13వ డివిజన్ క్లస్టర్ ఇంచార్జ్ వి. చంద్ర, హాజీ, పాతపాటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో ప్రభుత్వ ఉద్యోగులకు చీకటి రోజులు..



నెల్లూరు: (ఇదినిజం ప్రతినిధి ):చంద్రబాబు నేతృత్వంలోని కూటమి పాలన ప్రభుత్వ ఉద్యోగులకు చీకటి రోజులుగా మిగిలిపోయిందని, హామీలు అమలు చేయకుండా రెండేళ్లుగా చుక్కలు చూపించడమే కాకుండా వాటి గురించి ప్రశ్నిస్తున్న వారిని కేసులతో చంద్రబాబు వేధిస్తున్నాడని వైయస్సార్సీపీ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లూరులోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల్లో ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేసిన కాకర్ల వెంకట్రామిరెడ్డిని డిస్మిస్ చేయడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి పరాకాష్ట అని చెప్పారు. ఉద్యోగులంతా ఆయనకు అండగా నిలబడి ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. లేదంటే రాబోయే వైయస్సార్సీపీ ప్రభుత్వంలో ఇవే విధానాలు కొనసాగితే చాలామంది నష్టపోతారని హెచ్చరించారు. ఉద్యోగులను రాజకీయ అవసరాలకు వాడుకున్న చరిత్ర చంద్రబాబుదేనని, బీజేపీకి అనుకూలంగా చేసిన నవ నిర్మాణ దీక్షలకు, వ్యతిరేకంగా చేసిన ధర్మ పోరాట దీక్షలకు ఉద్యోగులను పక్కనే పెట్టుకున్నాడని ధ్వజమెత్తారు. ఉన్నత స్థాయి పోలీస్ ఉద్యోగులు సహా వేలమందిని చంద్రబాబు వేధిస్తున్నాడని మండిపడ్డారు. చంద్రబాబు సీఎం అయ్యాక కనీసం ఒక్క కొత్త ఉద్యోగం ఇవ్వకపోగా 22 నెలల్లోనే 1.72 లక్షల మందిని ఉద్యోగాల నుంచి తొలగించాడని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వివరించారు. ఆయన ఇంకా ఏమన్నారంటే...

**- ప్రభుత్వ నిరంకుశ వైఖరికి పరాకాష్ట**

కూటమి ప్రభుత్వ పాలన ఎమర్జెన్సీని తలపిస్తోంది. హిట్లర్‌ను మించిపోయి చంద్రబాబు నియంతలా వ్యవహరిస్తున్నాడు. రాష్ట్రంలో రెండేళ్లుగా ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే వారిని అక్రమంగా అరెస్ట్ చేసి తప్పుడు కేసులతో నిర్బంధించే సంస్కృతిని చంద్రబాబు కొనసాగిస్తున్నాడు. ఈ ప్రభుత్వంలో హక్కుల కోసం పోరాడటం కూడా నేరమైపోయింది. పోలీసులు కూటమి నాయకుల టార్గెట్‌ల కోసం పనిచేస్తున్నారు. ఆఖరుకి ప్రభుత్వ ఉద్యోగులను కూడా వదలకుండా ఈ ప్రభుత్వం భయభ్రాంతులకు గురిచేస్తోంది. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తున్నందుకు ఏపీ సెక్రటేరియట్ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు, ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య (జీఈఎఫ్) అధ్యక్షుడైన కాకర్ల వెంకట్రామిరెడ్డిని ఏకంగా సర్వీస్ నుంచి డిస్మిస్ చేయడం, ప్రభుత్వ నిరంకుశ వైఖరికి పరాకాష్ట.

**- ఉద్యోగుల సమస్యలపై పోరాడినందుకే...**

ఉద్యోగులకు రావాల్సిన ఐఆర్, అరియర్స్, నాలుగు పెండింగ్ డీఏలు, పీఆర్సీ విషయంలో రాష్ట్ర స్థాయి టీచర్స్ సమావేశంలో ప్రభుత్వాన్ని హెచ్చరించడంతో తట్టుకోలేకపోయింది. కాకర్ల వెంకట్రామిరెడ్డిని ఏకంగా సర్వీస్ నుంచి డిస్మిస్ చేయడంతో పాటు, కనీసం రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా ఇవ్వబోమని ప్రకటించడం చూస్తుంటే ప్రభుత్వ ఉద్యోగుల పట్ల వేధింపు మరొకటి ఉండదు. ఆయన వైయస్సార్సీపీ హయాంలో ఉద్యోగుల సమస్యలపై గళమెత్తారు. కానీ దాన్ని అణచివేయాలని అనుకోకుండా వారి సమస్యల పరిష్కారం కోసం జగన్ ప్రభుత్వం ఆలోచించడం జరిగింది. ప్రభుత్వ రుణం తీర్చుకోవాలని ఆర్టీసీ ఉద్యోగుల సమావేశంలో కాకర్ల వెంకట్రామిరెడ్డి పిలుపునిచ్చారని, రాజకీయ పార్టీకి అనుకూలంగా వ్యవహరించాడంటూ ఆయన మీద ఉన్న అభియోగం. దానిపై వివరణ కోరుతూ గతంలో ఆయనకు ప్రభుత్వం నోటీసులు కూడా జారీ చేసింది. దానికి ఆయన వివరణ కూడా ఇచ్చారు. ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలకు సంబంధించి ఎలాంటి ఆడియో, వీడియో ఆధారాలు కూడా లేవని కాకర్ల వెంకట్రామిరెడ్డి సైతం చెబుతున్నారు. డిపో మేనేజర్ సైతం ఇలాంటి వ్యాఖ్యలేవీ చేయలేదని చెప్పారు. అయినా ప్రభుత్వం ఆయన్ను డిస్మిస్ చేసింది.

**- డిస్మిస్‌ను ఉద్యోగులు ముక్తకంఠంతో ఖండించాలి**

ప్రభుత్వ నిరంకుశ విధానాలను, హామీలు విస్మరిస్తున్న వైనాన్ని, హక్కుల ప్రశ్నిస్తుంటే ఈ ప్రభుత్వం తట్టుకోలేకపోతోంది. హామీలు అమలు చేయడం చేతకాక ఉద్యోగ సంఘాల నాయకులను సర్వీస్ నుంచి తొలగించడం దుర్మార్గం. రాబోయే రోజుల్లో వైయస్సార్సీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉద్యోగుల విషయంలో ఇలాగే గనుక వ్యవహరిస్తే ఎంతమంది ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులు సర్వీసుల్లో ఉంటారో ఆలోచించుకోవాలి. యూనియన్లకు అతీతంగా ఉద్యోగులంతా ఈ చర్యను ఖండించకపోతే భవిష్యత్తులో వారే తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నా. నేడు అధికార పార్టీలకి కొమ్ముకాస్తూ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఉద్యోగుల పరిస్థితి రాబోయే రోజుల్లో ఎలా ఉంటుందో ఆత్మవిమర్శ చేసుకోవాలి. 2019 ఎన్నికలకు ముందు కొంతమంది ఉద్యోగులు తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా ప్రచారం చేశారు. అయినా అధికారంలోకి వచ్చాక వారిని జగన్ గారు సస్పెండ్ చేయలేదని గుర్తుంచుకోవాలి.

**- పర్చూరి అశోక్ బాబుని వాడుకుని...**

ఉద్యోగులను రాజకీయ కార్యక్రమాలకు వాడుకునే విధానాలకు ఆద్యుడు చంద్రబాబే. ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించినప్పుడు బీజేపీకి అనుకూలంగా నవ నిర్మాణ దీక్షల పేరుతో ఉద్యోగులను పక్కనే కూర్చుండబెట్టుకుని దీక్షలు చేశాడు. బీజేపీతో తెగదెంపులు చేసుకున్న తర్వాత ధర్మ పోరాట దీక్షలకు కూడా ప్రభుత్వ ఉద్యోగులను వాడుకున్నాడు. తన రాజకీయ ప్రయోజనాల కోసం ఉద్యోగులను దీక్షల్లో వాడుకున్నాడు. ఆఖరుకి నాటి ఏపీ ఎన్‌జీవో సంఘం నాయకుడు పర్చూరి అశోక్ బాబును కర్నాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి పంపించి బీజేపీకి వ్యతిరేకంగా ప్రచారం చేయించాడు. అదే అశోక్‌బాబుకి చంద్రబాబు ఎమ్మెల్సీ పదవి ఇచ్చాడు

**- 22 నెలల్లో 1.72 లక్షల ఉద్యోగాల కోత**

చంద్రబాబు పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నా చేయలేని పనులు.. వైయస్ జగన్ ఐదేళ్ల పాలనలోనే ఉద్యోగులకు చేసి పెట్టాడు. అధికారంలోకి వస్తే బకాయిలు తీర్చేస్తానని చెప్పిన చంద్రబాబు, ఉద్యోగులను తీవ్రంగా వంచించాడు. బకాయిలు ఏకంగా రూ. 35 వేల కోట్లకు పెంచేశాడు. ఐఆర్, పీఆర్సీ ఊసే లేదు. నాలుగు డీఏలు పెండింగ్ పెట్టాడు. అధికారంలోకి వచ్చాక వలంటీర్ల జీతాలు రూ.5 వేల నుంచి రూ. 10 వేలకు పెంచుతానని చెప్పి, ఏకంగా ఉద్యోగాల నుంచి తొలగించి 2.60 లక్షల కుటుంబాలకు ద్రోహం చేశాడు. సచివాలయ ఉద్యోగులను ఈ ప్రభుత్వం తీవ్రంగా వేధిస్తోంది. టీచర్లు, కాంట్రాక్టు ఉద్యోగులను వేధిస్తున్నారు. రెండేళ్లుగా ఉద్యోగులకు ప్రత్యక్ష నరకం చూపిస్తున్నారు. గత ప్రభుత్వంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు 96,675 మంది ఉండగా, గత ఏడాది డిసెంబరు నాటికి వారి సంఖ్య 87,681. ఏకంగా 9 వేల మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను తొలగించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ 22 నెలల్లో ఏకంగా 1.72 లక్షల ఉద్యోగాలు పోయాయి. గత వైయస్సార్సీపీ ప్రభుత్వంలో 2024 మార్చి నాటికి ఉద్యోగుల సంఖ్య 11.79 లక్షలు. చంద్రబాబు పాలనలో 2025 డిసెంబర్ నాటికి ఉద్యోగుల సంఖ్య 10.07 లక్షలే.

**- వేల మంది పోలీసులకు వేధింపులు**

చివరకు చంద్రబాబు పాలనలో పోలీసు అధికారుల పరిస్థితి కూడా దారుణంగా ఉంది. డీజీ స్థాయి అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు మీద తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేశారు. దళిత వర్గానికి చెందిన డీజీ స్థాయి అధికారి సునీల్‌కుమార్, మరో అడిషినల్ డీజీ సంజయ్, డీఐజీ విశాల్ గున్నీ, బీసీ వర్గానికి చెందిన ఐజీ కాంతి రాణా టాటా తదితరులను తప్పుడు కేసులు పెట్టి సస్పెండ్ చేయించారు. ఇంకా మరెందరో ఎస్పీల మీద తప్పుడు కేసులు పెట్టి విచారణ పేరుతో వేధిస్తున్నారు. వీరే కాకుండా నలుగురు నాన్‌క్యాడర్ ఎస్పీలు, ఒక కమాండెంట్ స్థాయి అధికారి, 22 మంది అడిషనల్ ఎస్పీలు, 55 మంది డీఎస్పీలకు పోస్టింగ్‌లు లేవు. మరో ఆరుగురు డీఎస్పీలు, ముగ్గురు అడిషినల్ కమాండెంట్‌లు, ఇద్దరు అసిస్టెంట్ కమాండెంట్లను కూడా హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్ట్ చేయమంటున్నారు. 8 మంది డీఎస్పీలను సస్పెండ్ చేశారు. వీరు కాకుండా మరో 80 నుంచి 100 మంది ఇన్‌స్పెక్టర్లు, వందలాది కానిస్టేబుళ్లు వీఆర్‌లో ఉన్నారు. చంద్రబాబు కోసం చట్టాలు ఉల్లంఘించి వైయస్సార్సీపీ నాయకుల మీద అక్రమ కేసులు పెట్టడానికి సహకరించడం లేదన్న కారణంతో పోలీసులను వేధిస్తున్నాడు. రాష్ట్రంలో ఎంతటి దుర్మార్గపు పాలన నడుస్తోందని చెప్పడానికి ఇవన్నీ ఉదాహరణలు. కేవలం తన మోచేతి నీళ్లు తాగే అధికారులను మాత్రమే పెట్టుకుని వారిని అవినీతిలో భాగస్వాములను చేసుకుంటున్నారు. రెడ్‌బుక్‌ను ఉద్యోగులపైనా ప్రయోగించడం అత్యంత హేయం. ప్రభుత్వం తన వైఖరి మార్చుకోవాలి. కాకర్ల వెంకట్రామిరెడ్డిని తక్షణం విధుల్లోకి తీసుకోవాలని పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# జిల్లాలో ఏపీ పాలిసెట్ పరీక్షలకు పక్కాగా ఏర్పాట్లు పూర్తి చేయాలి.....

**జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్.**



నెల్లూరు, ఏప్రిల్ 21 :(ఇదినిజం ప్రతినిధి ): జిల్లాలో ఏపీ పాలిసెట్ పరీక్షలకు పక్కాగా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షలు నిర్వహణపై మంగళవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 25న శనివారం ఉదయం 11.00 నుంచి మధ్యాహ్నం 1.00 వరకు నిర్వహించనున్నారూశజజు--2026 ప్రవేశ పరీక్ష నిర్వహణకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు వూర్తి చేయాలని సూచించారు. పరీక్షను నెల్లూరు, ఆత్మకూరు, కావలి, గూడూరు కో-ఆర్డినేటింగ్ కేంద్రాల్లో



నిర్వహిస్తారని,అభ్యర్థులు ఉదయం 10.00 గంటలకే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. హాల్ టికెట్తో పాటు గుర్తింపు కార్డు తప్పనిసరి. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించబడవు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.పరీక్ష కేంద్రాల వద్ద భద్రత, వైద్య సదుపాయాలు, తాగునీరు వంటి అన్ని ఏర్పాట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్ష సమయంలో సెక్షన్ 144 అమల్లో ఉంటుందని డిఆర్ఓ తెలిపారు.ఈ సమావేశంలో పరీక్షల నిర్వహణ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వేసవి పట్ల తీసుకోవల్సిన జాగ్రత్తలపై అవగాహన....



కలువాయి ఏప్రిల్ 20:( ఇది నిజం ప్రతినిధి) : వేసవిలోగర్భవతులు చిన్నపిల్లలు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి పోషణ పక్వాడలో వారికి ఐసిడిఎస్ సూపర్ వైజర్ రాజేశ్వరమ్మ అంగన్వాడీ కార్య కర్తలు వివరించారు. పోషణ వక్వాడాలో భాగం గాకుల్లూరు సెక్టార్లోని వెంకటరెడ్డి పల్లి, మెయిన్ , హరిజ నవాడ అంగన్వాడీ స్కూల్, చింతలపాళెం నందు కార్యక్రమానలు నిర్వహిం చారు. పోషణ గురించి అవగాహన నిర్వహించ దంతోపాటు పిల్లల ఇంటింటికి వెళ్లి వేసవి పట్ల జాగ్రత్తలను ప్రత్యేకంగా తీసుకోవాల్సిన శ్రద్ధ గురించి తెలియజేశారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, శ్రీనివాసులు సిబ్బంది పాల్గోన్నారు.

# ఉపాధీహామిలో అవకతవకలు 10 లక్షలు రికవరీకి పిడి ఆదేశం...

కలువాయి: ఏప్రిల్ 21: (ఇది నిజం ప్రతినిధి ): కలువాయి మండలంలోజరిగిన జాతీయ ఉపాధీ హామి పథకంలో 10 లక్షల రూపాయాలు అవకతవకలు జరిగినట్లు ఉపాధీహిమి పిడి గంగాభవానీ పేర్కున్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమీపంలో శుక్రవారం



మండలం లోని 20 పంచాయితీలకు 2024 -25 ఆర్ధిక సంవత్సరానికి సంబందించి 17 వ విడత సామాజిక తనీకి ఉపాధిహామి ప్రజా వేదికను నిర్వహించారు. అనంతరం పిడి గంగా భవానీ మాట్లాడుత ఉపాధిహామిలో జరిగిన అవకతవకలు సిబ్బంది నిర్లక్ష్యమే కారణమని కార్యాలయంలో కూర్చుని ఎంబుక్లు నమోదుచేస్తు కాలయాపన చేశారని పిడి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 1279 వర్కు ఐడిలకు గాను 1201 వర్కు ఐడిలకు 9 కోట్లు కూలీ పనులకు గాను 2 కోట్లా 70 లక్షల పనులు జరిగాయని ఆమె తెలిపారు. కాగా మండలంలో జరిగిన ఉపాధీహామిలో 10 లక్షల రూపా యాలు అవకతవకలు జరిగాయని .జరిగిన అవకతవకలకు రికవీరికి ఆదేశాలు జారి చేసినట్లు పిడి గంగా భవానీ తెలిపారు. టిఏ, ఇసిలు, క్షేత్రస్థాయిలో పనులలో పర్యవేక్షణ లేకపోవడం కారణమని ఆయన తెలి పారు. ఉపాధిహామి డిఇఒ, విజయలక్ష్మీ, ఎస్ ఆర్పి రవి, ఏపిఒ సునీల్, మురళీ, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేసిన పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ రఫీ.



సూళ్లూరుపేట డివిజన్ ఇన్చార్జి నాయుడుపేట అర్బన్ ఇది నిజం ప్రతినిధి :తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని మునిరత్నం నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని ఇద్దరు విద్యార్థులకు 786 సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఆ సంఘం అధ్యక్షులు,పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ రఫీ ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు.పాఠశాల హాజరు మార్కులు ప్రవర్తన ఆధారంగా ఉపాధ్యాయులు ఎంపిక చేసిన విద్యార్థులు షేక్. సిద్దిక్, రిషిత లకు సైకిళ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా షేక్ రఫీ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు.వచ్చే ఏడాది ప్రతి తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ఇద్దరికి మొత్తం 10 మంది విద్యార్థులకు తిరుపతిలోని బ్లూ ల్యాండ్ వాటర్ పార్క్ విహారయాత్రకు తన సొంత నిధులతో పంపిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు అవధానం సుధీర్,పాఠశాల ప్రధానో పాధ్యాయులు కవిత,స్కూల్ పేరెంట్ కమిటీ చైర్మన్ లోకేష్,పలువురు ఉపాధ్యాయులు,786 సేవా సంఘం సభ్యులు షరీఫ్, మహమ్మద్, ఉమర్,వెంకటాద్రి ఖాదర్ భాష,తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ ఆరోగ్యంగా కోలుకోవాలని శ్రీ పోలేరమ్మ ఆలయం వద్ద పూజలు.

సూళ్లూరుపేట డివిజన్ ఇన్చార్జి నాయుడుపేట అర్బన్ ఇది నిజం ప్రతినిధి :తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేట పట్టణంలోని ఈరోజు జనసేన పార్టీ అధినేత,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇంచార్జి,నాయుడుపేట ఎ ఎం సి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ ఆధ్వర్యంలో మంగళవారం నాయుడుపేట పట్టణం లోని శ్రీ పోలేరమ్మ ఆలయం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు



నిర్వహించారు.నిస్వార్థమే ఊపిరిగా,రాష్ట్ర ప్రగతి, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా అహర్నిశలు శ్రమిస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని,వారు తిరిగి అదే ఉత్సాహంతో ప్రజాసేవలో నిమగ్నం కావాలని ఆ శ్రీ పోలేరమ్మ తల్లిని మనస్ఫూర్తిగా ప్రార్థించారు.ఆయన ఆరోగ్యం పట్ల ఆందోళన చెందుతున్న జనసైనికులందరికీ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు,ఆలయ కమిటీ సభ్యులు నిత్యా కృష్ణారెడ్డి,బాలు శెట్టి,జనసేన పార్టీ సీనియర్ నాయకులు అట్ల కృష్ణారావు, ఏఎంసి డైరెక్టర్ గిండి సతీష్, జనసేన పార్టీ నాయకులు శంకు సురేష్,బొల్లకాయల కిరణ్, కొప్పల సురేంద్ర, నరే భాస్కర్,మల్లం విజయ్, శోభన్ బాబు,తాళ్ళరెడ్డి శ్రీనివాస్, తాతంశెట్టి బాలాజీ, భాను ప్రకాష్, గురునాథం, కుంపటి శ్రీను,సంపతి కోటి,వీర మహిళలు సల్మా,సుజాత తదితరులు పాల్గొని అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసారు.

# నాయుడుపేటలో కంటికి కరువైన చలివేంద్రాలు,ఎండలు బాబోయ్ ఎండలు.

**నాయుడుపేటలో చలివేంద్రాలకు కరువు అంటున్న ప్రజలు**

**పంచాయతీల్లో చలివేంద్రాలు కరువు దాహం తీర్చుకోవడానికి పనికిరాని చలివేంద్రాలు ఎందుకు.**

సూళ్లూరుపేట డివిజన్ ఇన్చార్జి నాయుడుపేట మండలం ఇది నిజం ప్రతినిధి :తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణ మున్సిపాలిటీ పరిధిలో సుమారు 35 నుండి 40వేలు మంది పట్టణ జనాభా కలిగి ఉన్నారు.అయితే ఎండలు రోజురోజుకు బాగా ముదురుతుండటంతో ఏర్పాటు చేసే దాతలు దాహం తీర్చుడానికి నాయుడుపేటలో కరువయ్యారు నాయుడుపేటకు పల్లెల ప్రాంతాల నుండి వ్యాపారాల విక్రయాలకు కొనుగోలుకు నిత్యవసర సరుకుల కోసం వివిధ అవసరాల కోసం పట్టణానికి ప్రతిరోజు వస్తూ ఉంటారుఅయితే నాయుడుపేటలో మల్లామ్ క్రాస్ రోడ్డు వద్ద మూడు రాష్ట్రాలకు వెళ్లే జంక్షన్ కూడా ఏర్పడి ఉంది.ఆర్టీసీ బస్టాండ్ వద్ద దూర ప్రయాణాలు చేసేవారు,ఇక్కడికి వచ్చేవారు ఎంతోమంది ఉంటారు







పట్టణంలో దర్గా సెంటర్,పోలీస్ స్టేషన్ పోలేరమ్మ గుడి,గాంధీ మందిరం పార్కు,సీఎస్ తేజ సెంటర్,ఎంపీడీవో కార్యాలయం, ఎమ్మార్వో కార్యాలయం,గెస్ట్ హౌస్ వద్ద,విద్యుత్ శాఖ కార్యాలయం, ఆ ప్రాంతాల్లో జనాభా రద్దీగా ఉంటారు ఉదయం 8 గంటల నుండి ఎండలు తీవ్రత ఎక్కువ అవడంతో గొంతు ఎండుకు పోయి త్రాగునీరు కోసం వాటర్ ప్యాకెట్లను,వాటర్ బాటిల్ కోసం ఎగేసి పడుతున్నారు. ఈ వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఉపశమనం కలిగించే విధంగా అధికారులు, నాయకులు కొన్ని కొన్ని ప్రాంతాల్లో సామాజిక బాధ్యతతో భాగంగా ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించి చలివేంద్రాలను ప్రారంభిస్తే బాగుంటుంది.రోజురోజుకు ఎండలు ఎక్కువ డిగ్రీలు పెరగడంతో మంచినీళ్లు తగినంతగా తాగడం ద్వారా శరీరం డిహైడ్రెషన్ కు గురికాకుండా ప్రజలు బాగుంటారు.నాయుడుపేటలో పోలీస్ స్టేషన్ పక్కన అర్బన్ సిఐ వెంకటేశ్వర్లు,చికెన్ మార్కెట్ వద్ద 786 రఫీ బాయ్ కలిసి పట్టణ జనాభాకు రెండు చలివేంద్రాలను ప్రారంభించడం చాలా గొప్ప విషయంగా కనిపిస్తుంది.ఇప్పటికైనా దాతలు.నాయకులు, అధికారులు ముందుకు వచ్చి ప్రధాన కూడలిల్లో వద్ద త్రాగునీటి చలి వేంద్రాలను,ఏర్పాటు చేయాలని నాయుడుపేట పట్టణ ప్రజలు కోరుతున్నారు.మండే ఎండల్లో గ్రామాల్లో కూడా ఆ ప్రాంతాల్లో ఉన్న నాయకులు ముందుకు వచ్చి చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# యర్రావారిపాల్యం మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా: చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని.



తిరుపతి, ఏప్రిల్ 21ఇది నిజం ప్రతినిధి :తలకోనలో ఆలయ అభివృద్ధి పనులపై సమీక్ష గత వైసిపి ప్రభుత్వ హయాంలో అభివృద్ధికి దూరంగా ఉన్న యర్రావారిపాల్యం మండలాన్ని కూటమి ప్రభుత్వంతో అభివృద్ధి పథంలో నడిపిస్తానని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పేర్కొన్నారు.తలకోన శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పరిశీలించారు. ఆలయ పరిసరాల్లో జరుగుతున్న నూతన కోనేరు నిర్మాణ పనులు, ఇతర దేవాలయ అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించి సంతృప్తిని వ్యక్తం చేశారు.తలకోనను చరిత్ర పుటలలో నిలిచేలా అభివృద్ధి చేసి తీరుతానని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.


# ఏర్పేడు నూతన తహశీల్దార్గా బాధ్యతలు స్వీకరించిన రాజశేఖర్: ఘనంగా స్వాగతం పలికిన నేతలు.



తిరుపతి, ఏప్రిల్ 21ఇది నిజం ప్రతినిధి :తిరుపతి జిల్లా సత్యవేడు మండలం నుంచి కొత్తగా విచ్చేసిన ఏర్పేడు మండలరెవెన్యూ అధికారి రాజశేఖర్ గారిని ఏర్పేడు మండల అధ్యక్షులు పేరం నాగరాజు నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి పేరం ధనంజయులు నాయుడు మరియు మడిబాక గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ రాయపనేని రవి నాయుడు మరియు ప్రజా ప్రతినిధులు మరియు టిడిపి కార్యకర్తలు మర్యాదపూర్వక కలిశారు. ఈ సందర్భంగా ఆపీసు వద్ద ఆయనకు శాలువాకప్పి, పుష్పగుచ్చం అందించి సమస్యల గురించి చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ మండల ప్రజలకు, అందుబాటులో ఉంటూ, ప్రభుత్వ సేవలు అందిస్తానని తెలిపారు. ముఖ్యంగా భూ సంబంధిత సమస్యలు, వారసత్వ పట్టాలు, రైతులకు సంబంధించిన అంశాలను వేగంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా పారదర్శకంగా వ్యవహరిస్తానని పేర్కొన్నారు.

# బాపట్ల డివిజన్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ గా (డి.స్. పి ) బాధ్యతలు స్వీకరించిన చిలక చంగ్రదమౌళి

బాపట్ల ఇది నిజం ప్రతినిధి :డివిజన్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ గా(డి.స్.



పి )బాధ్యతలు స్వీకరించిన చిలక చంద్రమౌళి ని, వారి కార్యాలయం నందు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ తరఫున కలిసి, సంస్థ కార్యక్రమాల గురించి తెలియపరిచి, ప్రధానంగా ప్రజాపాలన బాపట్ల ప్రజాపాలన : మాదకద్రవ్యాల వ్యతిరేక, సైబర్ నేరాల పై, ట్రాఫిక్ రూల్స్ పై , హెల్మెట్ల వినియోగం పై ప్రజలలో ముఖ్యంగా యువతకు అవగాహన కలిగిస్తున్నామని పోలీస్ డిపార్ట్మెంట్ కి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సహకరిస్తున్న అంశాలను సంస్థ చైర్మన్ డాక్టర్ బి శరత్ వివరించినారు ఇటీవల దండి మార్చ్ 2.0, సైకిల్ యాత్ర లో మానవతా సంస్థ చురుకైన పాత్ర పోషించినదనిది సంస్థ ప్రధాన కార్యదర్శి గురజాల శ్రీనివాసరావు తెలిపినారు. ఈ సందర్భంగా సంస్థ తరఫున సాలువా, పూల దండలతో సన్మానించడం జరిగినది. పై కార్యక్రమంలో సంస్థ చైర్మన్ డాక్టర్ బి.శరత్ బోస్, అధ్యక్షులు డాక్టర్ పంగులూరి. హరి ప్రసాద్,ప్రధాన కార్యదర్శి గురజాల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు అల్లాడి రవికుమార్, సంస్థ సభ్యులు కరణం రవీంద్రబాబు, శ్రీ భావపురి విద్యాసంస్థల ప్రిన్సిపాల్, మానవతా సభ్యులు ఆవల. వెంకటేశ్వర్లు, రిటైర్డ్ రీజనల్ పిఎఫ్ కమిషనర్ కుర్ర భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

## సాఫ్ట్‌వేర్ పరిశ్రమలో' జి ఎల్ ఏ యూనివర్సిటీ విద్యాసంస్థల్లో

### విద్యార్థులకు మంచి భవిష్యత్తు...



విజయవాడ ఇది నిజం ప్రతినిధి :ఎన్టీఆర్ జిల్లా విజయవాడ సాఫ్ట్‌వేర్ పరిశ్రమకు అవసరమైననైపుణ్యాలను విద్యార్థుల విద్యతో సమన్వయం చేస్తూ, మొదటి సంవత్సరం నుంచే పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా వారిని తీర్చిదిద్దే లక్ష్యంతో GLA యూనివర్సిటీ ముందంజలో నిలుస్తోంది. ఈ నేపథ్యంలో, విజయవాడలోని హోటల్ ఐలాపురం వేదికగా అవగాహన సదస్సును నిర్వహించింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను కూడా భాగస్వాములుగా చేర్చడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థుల భవిష్యత్తు రూపకల్పనలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని యూనివర్సిటీ ప్రతినిధులు ఈ సందర్భంగా తెలిపారు. యూనివర్సిటీ డైరెక్టర్ అమిత్ అగర్వాల్, సౌత్ ఇండియా జోనల్ హెడ్ లక్ష్మీకాంత్ మరియు జనరల్ మేనేజర్ ప్రియా మాట్లాడుతూ, పరిశ్రమ అవసరాలకు తగ్గట్టుగా విద్యార్థులను తయారు చేయడంలో +ూూ జి ఎల్ ఏ యూనివర్సిటీ ఇతర విద్యాసంస్థల కంటే ముందుందని పేర్కొన్నారు. ప్రాక్టికల్ నాలెడ్జ్, ఇండస్ట్రీ ఇంటిగ్రేషన్, మరియు ప్రారంభ దశ నుంచే స్కిల్ డెవలప్మెంట్ పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా, జి ఎల్ ఏ యూనివర్సిటీకి మథుర మరియు గ్రేటర్ నోయిడా ప్రాంతాల్లో ఆధునిక సదుపాయాలతో కూడిన రెండు ప్రధాన క్యాంపస్‌లు ఉన్నాయని, విద్యార్థులకు మెరుగైన కెరీర్అవకాశాలనుఅందించడంలో యూనివర్సిటీ కట్టుబడి ఉందని మీడియాకు వెల్లడించారు.

## దామిశెట్టి శ్రీనివాస నాయుడుకు

### నివాళులు అర్పించిన కావలి ఎమ్మెల్యే.



నెల్లూరు జిల్లా, కావలి, ఇది నిజం ప్రతినిధి :డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ దివంగత దామిశెట్టి శ్రీనివాస నాయుడు ప్రథమ వర్ధంతి సందర్భంగా కావలి రూరల్ మండలం సర్వాయపాలెం లో విగ్రహావిష్కరణ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొని శ్రీనివాస నాయుడు విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దామిశెట్టి శ్రీనివాస నాయుడు తో తనకున్న అనుబందాన్ని ఈ సందర్భంగా తెలియజేశారు. తాను జలదంకి ఎంపిపి గా ఉన్నప్పుడు శ్రీనివాస నాయుడు సతీమణి శాంతమ్మ కావలి ఎంపిపి గా ఉండటాన్ని, ఆ సందర్భంగా ఆ కుటుంబంతో ఉన్న అనుబందాన్ని తెలియజేశారు. మాగుంట పార్వతమ్మ, ఆనం రామ నారాయణ రెడ్డిలకు తాము ఇద్దరం ముఖ్య నేతలుగా ఉండేవారిమని తెలియజేశారు. అనంతరం పార్టీల పరంగా తాము వేరు అయినా ఎప్పుడూ తన ఎదుగుదల కోరుకున్న వ్యక్తి శ్రీనివాస నాయుడు అని తెలిపారు. చిన్న కుటుంబాల్లోనే విభేదాలు ఉండే ఈరోజుల్లో, శ్రీనివాసనాయుడు, వారి అన్నదమ్ములు అందరూ కలిసి కట్టుగా ఉండటం గొప్ప విశేషమని తెలిపారు. ఆయన విగ్రహాన్ని ఆయన పుట్టిన సర్వాయపాలెంలో ఏర్పాటు చేయడం గొప్ప విషయమని కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో దామిశెట్టి కుటుంబ సభ్యులు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## కొత్తపల్లి గ్రామంలో 'బడి పిలుస్తుంది' కార్యక్రమం ఘనంగా నిర్వహణ.

**రాత్రి 8 గంటల వరకు కొనసాగిన కార్యక్రమం.**
**విద్యార్థుల భవిష్యత్తుకు గ్రామస్తుల భాగస్వామ్యం.**

కాకినాడ జిల్లా,ఇది నిజం ప్రతినిధి :కొత్తపల్లి గ్రామంలోని ఎంపీపీ నెంబర్ వన్ పాఠశాలలో 'బడి పిలుస్తుంది' కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమం రాత్రి 8 గంటల వరకు కొనసాగింది. విద్య యొక్క ప్రాముఖ్యతను గ్రామస్తులకు తెలియజేయడం, ప్రతి ఇంటి భాగస్వామ్యాన్ని పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



"బడిని కాపాడుకుందాం -- ఇంటింటా ఇన్వాల్వ్మెంట్" అనే నినాదంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామంలో ప్రచారం నిర్వహించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపించాలని కోరుతూ అవగాహన కల్పించారు. గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. పాఠశాల అభివృద్ధికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యపై గ్రామస్తుల్లో మరింత చైతన్యం పెరిగింది. ఈ కార్యక్రమంలో తోటి ఉపాధ్యాయులు చక్రవర్తి, జగన్, రామకృష్ణ, పి శ్రీనివాసరావు, ఆర్ నాగబాబు, హెచ్ఎం, మరియు ఎస్ సీఎం సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పీ4 స్ఫూర్తితో మే1 వ తేదీన

### ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు ప్రారంభం.

**సద్వినియోగం చేసుకోవాలని తెల్పిన డాక్టర్ పి శ్రీధర్.**



నెల్లూరు జిల్లా,కావలి, ఇది నిజం ప్రతినిధి :.ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ౹ా4 స్ఫూర్తితో కావలి పట్టణానికి చెందిన మార్గదర్శకులు డాక్టర్ పి శ్రీధర్, డాక్టర్ పి శివప్రసాద్,పి రాజ లు వారి తల్లి పామూరు ఉమ జ్ఞాపకార్థంగా మే 1 వ తేదీ నుంచి మే 31 వ తేదీ వరకు సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు నిర్వహించనున్నారు. స్పోకెన్ ఇంగ్లీష్ కోచింగ్ నిర్వహణకు అవసరమైన నగదును మంగళవారం తుఫాన్ నగర్లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో పామూరు ఉమ భర్త పామూరు విశ్వనాథం చేతుల మీదుగా సంస్థ సీనియర్ సభ్యులు ఎం వి ఎన్ ప్రసాద రావు, సంస్థ అధ్యక్షుడు సురేంద్రలకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పి శ్రీధర్, డాక్టర్ పి శివప్రసాద్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన౹ా4 పథకం పేదవారికి ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలిపారు. వారు కూడా పి4 స్ఫూర్తితోనే వారి అమ్మ పి ఉమ జ్ఞాపకార్థంగా స్పోకెన్ ఇంగ్లీష్ కోచింగ్ ఇవ్వడానికి ముందుకు వచ్చామని తెలిపారు. కావలి పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లోని విద్యార్థులు ఈ చక్కని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పేర్లు ముందుగానే సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర దగ్గర నమోదు చేసుకోవాలని సూచించారు. స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులకు వస్తున్న విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు కూడా ఉచితంగా అందజేస్తామని తెలిపారు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ ముంగా పేర్లు నమోదుకై 9966568368 నంబర్ కు సంప్రదించాలని తెలిపారు. తమ యొక్క సంస్థ ద్వారా విద్యార్థులకు ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు నిర్వహించడం కోసం ముందుకు వచ్చిన డాక్టర్ పి శ్రీధర్ డాక్టర్ పి శివప్రసాద్, పి రాజ లకు మరియు వారి తండ్రి పి.విశ్వనాథంకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. వారి తల్లి కీ శే పి ఉమ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ ఉన్నామని తెలిపారు.

## ముసునూరు రైల్వే గేటును తక్షణమే పునరుద్ధరించాలి.

**వామపక్ష నేతల డిమాండ్.**



నెల్లూరు జిల్లా,బిట్రగుంట, ఇది నిజం ప్రతినిధి :స్థానిక అధికారులకు గానీ, ప్రజలకు గానీ ముందస్తు సమాచారం ఇవ్వకుండా ముసునూరు రైల్వే గేటును అర్ధంతరంగా మూసివేయడం పట్ల వామపక్ష నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం బిట్రగుంటలోని రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ పీ. వే , సీనియర్ సెక్షన్ ఇంజనీర్ వర్కర్స్ అధికారులను కలిసి వారు వినతి పత్రం సమర్పించారు. ముసునూరు రైల్వే అండర్ పాస్ పనులు ఇంకా పూర్తి కాలేదని, కాలనీ ప్రజలకు అవసరమైన అప్రోచ్ రోడ్లు నిర్మించకుండానే గేటు మూసివేయడం సరికాదని నేతలు పేర్కొన్నారు. వేలాది మంది ప్రయాణికులు, స్థానికులు ఉపయోగించే ఈ గేటును మూసివేసే ముందు కనీస నోటీసులు ఇవ్వకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. అండర్ పాస్ నుంచి ప్రస్తుతం ఒక వైపు మాత్రమే రాకపోకలు సాగుతున్నాయని, సుమారు ఐదు కాలనీలకు అనుసంధాన రహదారి (ూజూజూతీశ్రుఎప్ట్ర =శ్రుం) లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రజలు ప్రైవేట్ లేఅవుట్ల గుండా రాకపోకలు సాగిస్తున్నారని, భవిష్యత్తులో అక్కడ నిర్మాణాలు జరిగితే కాలనీ వాసుల పరిస్థితి ఏమిటని అధికారులను ప్రశ్నించారు. కనీసం కొన్ని నెలల పాటు అండర్ పాస్ పనితీరును పరిశీలించి, ప్రజలకు ఇబ్బంది లేదని నిర్ధారించుకున్నాకే గేటు మూసివేతపై నిర్ణయం తీసుకోవాలి. కానీ రైల్వే అధికారులు ఎటువంటి నియమాలు పాటించకుండా హడావుడిగా గేటు మూసివేసి ప్రజలను ఇబ్బందుల్లోకి నెట్టారు. మున్సిపల్ అధికారులు మరియు రైల్వే అధికారులు సమన్వయంతో వ్యవహరించి, అండర్ పాస్ నుండి కాలనీలకు స్పష్టమైన రహదారి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకు మూసివేసిన రైల్వే గేటును తక్షణమే పునరుద్ధరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బోగోలు మండల సీపీఎం నాయకులు తుమ్మల వెంకయ్య, సీపీఎం కావలి పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య , న్యాయవాది కరవది భాస్కర్ సీపీఐ కావలి నియోజకవర్గ కార్యదర్శి కొప్పర్తి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల జోలికి వెళ్తే తాట తీస్తానన్న ఎస్సై సాయిరాం.

**మహిళలపై నేరాలకు వ్యతిరేకంగా మానవహారం.**



జి. మాడుగుల,అల్లూరి జిల్లా, ఇది నిజం ప్రతినిధి :. అల్లూరి జిల్లా గంగరాజు మాడుగుల మండలంలో మహిళల భద్రతపై పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఎస్సై సాయిరాం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి ఈ కార్యక్రమం చేపట్టారు. ర్యాలీలో భాగంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద విద్యార్థులతో మానవహారం ఏర్పాటు చేసి, మహిళలపై జరిగే నేరాలను ఖండిస్తూ ప్రభావవంతమైన నినాదాలు చేశారు. దీంతో మహిళల రక్షణపై ప్రజల్లో చైతన్యం కలిగించారు. అలాగే ప్రధాన కూడళు ,, పాఠశాలల వద్ద మహిళల భద్రతకు సంబంధించిన పోస్టర్లు అతికించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై సాయిరాం మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం ప్రభుత్వం, పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ మార్గదర్శకత్వంలో ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల గ్రామాల్లో కూడా మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. మహిళలపై ఎక్కడైనా అన్యాయం జరిగితే ఎంతటి వారైపైన అయినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళలు కూడా అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదకర ప్రాంతాలకు ఒంటరిగా వెళ్లకూడదని సూచించారు. మద్యం సేవించిన వారు, గంజాయి మత్తులో తిరిగేవారి గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. యువత చెడు దారి వైపు వెళ్తున్నారని మీరు గుర్తిస్తే మాకు సమాచారం ఇస్తే వారిని సన్మార్గంలో నడిపేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాసరావు, ఎస్సై సాయిరాం, పోలీసు సిబ్బంది, విద్యార్థులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లాను జోన్ -1 లోకి మార్చాలని ఉపాధ్యాయులు విజ్ఞప్తి.

**పాడేరు ఐటిడిఏ ఎదుట పీఆర్టీయూ ఏపీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల నిరసన.**



పాడేరు,అల్లూరి జిల్లా, ఇది నిజం ప్రతినిధి :అల్లూరి జిల్లా పాడేరు ఐటిడిఏ కార్యాలయం ముందు పీఆర్టీయూ ఏపీ (ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్) ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయుల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు హేమలత మీడియాతో మాట్లాడుతూ వెంటనే పీఆర్సీ కమిటీని నియమించి 30 శాతం ఇంటిరిమ్ రిలీఫ్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీ మేరకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న డీఏ అరియర్స్, జీపీఎఫ్, ఏపీజీఎల్ఐ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా గతంలో అమలులో ఉన్న బీసీఏ అలవెన్స్‌ను పునరుద్ధరించాలని, అల్లూరి జిల్లాను జోన్–2 నుంచి జోన్–1లోకి మార్చాలని కోరారు. ప్రభుత్వం తమ సమస్యలపై స్పందించకపోతే ఏప్రిల్ 25న విజయవాడలో రాష్ట్ర స్థాయి మహాధర్నా నిర్వహించనున్నట్లు హెచ్చరించారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పీఆర్టీయూ నాయకులతో పాటు పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన S R బేకరీ'.

### రిబ్బన్ కట్ చేసిన షేక్ కరీముల్లా.



శ్రీకాళహస్తి, ఇది నిజం ప్రతినిధి :.పట్టణంలోని ూూ డిగ్రీ కళాశాల గ్రౌండ్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన S R బేకరీ అండ్ స్వీట్ షాప్ ను కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా మైనారిటీ సెల్ జనరల్ సెక్రటరీ షేక్ కరీముల్లా రిబ్బను కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ముందుగా ఆయనకు షాపు యాజమాన్యం పుష్ప గుచ్ఛంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలకు నాణ్యమైన మిఠాయిలు, కేకులు అందుబాటులో ఉంచాలని, ముఖ్యంగా కాలేజీ మరియు స్కూల్ విద్యార్థుల ఆర్డర్ పై ధరల్లో కొంత రాయితీ ఇవ్వాలని కోరారు అందుకు షాపుయాజమాన్యం సానుకూలంగా స్పందిస్తూ స్కూల్ మరియు కాలేజ్ పిల్లల అడర్లు పై ప్రత్యేకమైన తగ్గింపు ఉంటుందన్నారు .అలాగే, S R బేకరీ అండ్ స్వీట్ షాప్ ఆకర్షణీయంగా ఏర్పాటు చేసినందుకు యజమానులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు పాల్గొన్నారు.







# నాడు తండ్రి వేసిన పునాది..నేడు తనయుడు తీర్చిన విద్యార్థుల సమస్య.

## వసంత నాగేశ్వరరావు నాటిన అక్షర బీజం.. వసంత కృష్ణప్రసాద్ నిర్మించిన విద్యా సామ్రాజ్యం.



మైలవరం,ఇది నిజం ప్రతినిధి :.అది 1988వ సంవత్సరం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారకరామారావు సారథ్యంలో అప్పటి వ్యవసాయ శాఖామాత్యులు వసంత నాగేశ్వరరావు ఒక గొప్ప దార్శనికతతో ముందడుగు వేశారు. వెనుకబడిన వర్గాల ఆడబిడ్డలు అక్షర జ్ఞానంతో, ఆత్మగౌరవంతో బతకాలన్న ఆశయంతో కుంటముక్కల గ్రామంలో ఈ గురుకుల భవనాలకు ఆనాటి ముఖ్యమంత్రి సహకారంతో పునాది వేశారు. కాలం మారుతున్నా ఆ పునాది అక్షర జ్యోతిని వెలిగిస్తూనే ఉంది. సరిగ్గా 38 ఏళ్ల తర్వాత, అదే తెలుగుదేశం పార్టీలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, తన తండ్రి వేసిన అడుగులో అడుగు వేస్తూ అదే అక్షర యజ్ఞాన్ని మరో స్థాయికి తీసుకెళ్ళే లా బాధ్యతని తన బుజాలకెత్తుకున్నారు మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్.

**నేను సర్కారు బడి బిడ్డనే.. ఆకాశమే మన హద్దు.**

సాధారణంగా నాయకులు పాఠశాలలకు వెళ్తే ఉపన్యాసాలు ఇచ్చి వస్తారు. కానీ వసంత కృష్ణప్రసాద్ శైలి ప్రత్యేకం. ఇటీవల(జనవరి లో) ఈ కళాశాలను సందర్శించినప్పుడు ఆయన కేవలం ఎమ్మెల్యేగా కాకుండా, తాను కూడా ఒక ప్రభుత్వ పాఠశాల విద్యార్థినే అనే కోణంలో అక్కడి విద్యార్థినులతో మమేకమయ్యారు. "నేను కూడా మీలాగే ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వాడినే! నాతో పాటు చదువుకున్న నా మిత్రులు నేడు ఎంతోమంది ఉన్నత శిఖరాల్లో ఉన్నారు. ప్రైవేట్ స్కూళ్లలో చదివితేనే గొప్పవారవుతారనే అపోహ వద్దు, పట్టుదల ఉంటే మనం ప్రపంచాన్ని జయించగలం!" అంటూ ఆయన నింపిన ఆత్మస్థైర్యం విద్యార్థుల్లో కొత్త వెలుగులు నింపింది. అక్కడ వసతి గృహాలు లేక విద్యార్థినులు పడుతున్న అవస్థలను స్వయంగా చూసి చలించిన ఎమ్మెల్యే, ఆ కష్టాన్ని తన కష్టంగా భావించి తక్షణమే కార్యాచరణకు దిగారు.

**లోకేష్ మెరుపు వేగంతో స్పందన.. కూటమి ప్రభుత్వ సానుకూలత.**

విద్యార్థినుల వసతి కోసం డార్మిటరీ నిర్మాణం అత్యవసరమని గుర్తించిన వసంత కృష్ణప్రసాద్, దాని కోసం రూ. 4 కోట్లు అవసరమని సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో లెక్క తేల్చారు. ఈ సమస్యను తక్షణమే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. లోకేష్ సానుకూలంగా స్పందించడమే కాకుండా, విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా మెరుపు వేగంతో ఫైల్ కదిలించి నిధులు మంజూరు చేయడంలో కీలక పాత్ర పోషించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సారథ్యంలోని కూటమి ప్రభుత్వం విద్యకు తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు ప్రామాణికంగా వెంటనే రూ. 3 కోట్ల నిధులను మంజూరు చేశారు.కేవలం 3 నెలల్లోనే ఈ స్థాయిలో నిధులు తీసుకువచ్చి గురుకులం అభివృద్ధి కి తోడ్పాటునివ్వడం పేద విద్యార్థులకు విద్య అందించే విషయంలో కూటమి ప్రభుత్వానికి ఉన్న తపన, విద్యా శాఖ మంత్రి లోకేష్ దూకుడుకు నిదర్శనంగా నిలిచాయి.

**చరిత్రలో ఎన్నడూ లేని దాతృత్వం.. సొంత నిధి కోటి రూపాయలు.**

ప్రభుత్వ నిధులు మంజూరైనా, మిగిలిన నిధుల కోసం పనులు ఆగకూడదనే ఉద్దేశంతో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తన ఉదారతను చాటుకున్నారు. నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా తన సొంత సంస్థ 'వసంత ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్' నుండి సిఎస్సార్ నిధుల రూపంలో ఏకంగా కోటి రూపాయలను ఆయన ప్రకటించారు. ఒక ప్రజాప్రతినిధి తన సొంత సొమ్మును ఇంత భారీగా ప్రభుత్వ విద్యా సంస్థకు వెచ్చించడం రాష్ట్ర చరిత్రలోనే ఒక అరుదైన ఘట్టం. దీనికి తోడు రూ. 40 లక్షలతో రహదారి, రూ. 70 లక్షలతో టైల్స్ ప్రభుత్వ సహకారంతో ఏర్పాటు చేయడంలో ఎమ్మెల్యే కృషి అనిర్వచనీయం.

**రాష్ట్ర స్థాయిలో విజయకేతనం.. కార్పొరేట్ విద్యకే సవాల్.**

ఎమ్మెల్యే ప్రోత్సాహకానికి విద్యార్థుల పట్టుదల తోడైతే ఫలితాలు ఎలా ఉంటాయో కుంటముక్కల గురుకులం ఇటు రాష్ట్రానికే కాదు, ఒక రకంగా భారత దేశానికే చాటిచెప్పిందనుకోవచ్చు. "మీరు చదవండి.. మీ కోసం ఎంత దూరమైనా వెళ్తా" అని వసంత కృష్ణప్రసాద్ ఇచ్చిన భరోసాను విద్యార్థులు నిజం చేశారంటే వారిలో ఎమ్మెల్యే ఎంత స్ఫూర్తిని నింపారో ఒక్క సారి ఫలితాలను చూస్తే అర్థమవుతుంది.

**రాష్ట్ర ప్రథమ స్థానం.**

ఎంపీసీ విభాగంలో 988 మార్కులతో ప్రభుత్వ పాఠశాలల పరంగా రాష్ట్రంలోనే ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.రాష్ట్ర ద్వితీయ స్థానం.బై పి సి. విభాగంలో 985 మార్కులతో రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల పరంగా ఫలితాల్లో రెండో స్థానం సాధించారు.విజయ పరంపర.మొత్తం 259 మంది విద్యార్థుల్లో 98 శాతం ఉత్తీర్ణత సాధించగా, 150 మంది విద్యార్థులు 900 పైగా మార్కులు సాధించి విద్యా లోకాన్ని విస్మయపరిచారు.ప్రతిభకు పట్టాభిషేకం.. దత్తత తీసుకున్న అక్షర యోధుడు!.గురుకుల హాస్టల్ ని దత్తత తీసుకున్న అభివృద్ధి చేస్తున్న మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ?కేవలం భవనాలు కట్టడమే కాదు, చదువుకునే ప్రతి బిడ్డను తన సొంత బిడ్డలా భావించే ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, 900 మార్కులు దాటిన సుమారు 150 మంది విద్యార్థులకు లక్షలాది రూపాయల నగదు ప్రోత్సాహకాన్ని తన సొంత ఖర్చులతో అందించి వారికో ఆర్థిక భరోసాతో పాటు భవిష్యత్తు పై ఒక నమ్మకాన్ని, స్ఫూర్తిని ఇవ్వదలిచారు. "ఈ పాఠశాలను నేను దత్తత తీసుకుంటున్నాను.. దీనిని కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దుతాను" అని ఆయన ప్రకటించిన తీరు అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ఒక తండ్రి వేసిన మొక్కను నేడు మహావృక్షంగా మార్చి, చంద్రబాబు–లోకేష్ సారథ్యంలో అక్షర జ్ఞానం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ కృషి చిరస్మరణీయం అనేది ఇప్పుడు నియోజకవర్గ ప్రజల మాట.

**కూటమి ప్రభుత్వానికి, అక్షర యోధుడికి తల్లిదండ్రుల నీరాజనం.**

నేటి పోటీ ప్రపంచంలో తమ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడం పేద తల్లిదండ్రులకు ఒక కలగా మిగిలిపోతోంది. లక్షలాది రూపాయలు పోసి కార్పొరేట్ చదువులు చదివించే స్తోమత లేక నిస్సహాయ స్థితిలో ఉన్న తమకు, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ కృషి, చంద్రబాబు నాయుడు మరియు నారా లోకేష్ ల అండదండలు ఒక వరంలా మారాయని వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు."మా పిల్లలకు ఇంతకంటే ఏం కావాలి? మా కష్టాలు తెలిసిన నాయకుడు, మా భవిష్యత్తు కోసం ఆలోచించే ప్రభుత్వం ఉంటే చాలు" అంటూ పేద తల్లిదండ్రులు తమ ఆనందబాష్పాలను అభినందనల రూపంలో వెల్లడిస్తున్నారు. కార్పొరేట్ స్థాయి వసతులు, స్టేట్ ర్యాంకులు సాధించేలా ప్రోత్సాహం అందిస్తున్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ కు, విద్యా విప్లవానికి నాంది పలికిన కూటమి ప్రభుత్వానికి నియోజకవర్గ విద్యార్థుల తల్లిదండ్రులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. అక్షర జ్ఞానంతో ఒక తరం భవిష్యత్తును మారుస్తున్న ఈ కృషి చరిత్రలో చిరస్మరణీయమనే అభిప్రాయం రాజకీయాలకు అతీతంగా వినబడుతుంది.చూడాలి కూడు,గుడ్డు,నీడతో పాటుగా నేటి ప్రపంచంలో యువత మనుగడకు కనీస అవసరం గా మారిన విద్య కూడా పేద విద్యార్థులకు అండగా మారేందుకు ఎమ్మెల్యే పడుతున్న ఈ తాపత్రయం ఎంతో కొంత మంది విద్యా ప్రేమికుల్లో స్ఫూర్తిని నింపితే, వారు కూడా ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ వలెనే తమ స్తోమత కొద్దీ స్పందిస్తే విద్యా వ్యవస్థల్లో ఎలాంటి పెను ఫలితాలు కనబడతాయో.

# ఘనంగా ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం.

హిందూపురం, ఇది నిజం ప్రతినిధి :.హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని ఎస్.సడ్లపల్లి గ్రామం ఎన్టీఆర్ కాలనీలోని ఎంపీపీ స్కూల్ నందు హెచ్.ఎం. నాగరత్న మరియు ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో పాఠశాల వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రైవేట్ స్కూల్ కు ధీటుగా పిల్లలు ఇంగ్లీషులో స్పీచ్ ఇవ్వడం కూడా జరిగింది. ఉపాధ్యాయులు అతిథులకు ఘన సన్మానం చేశారు.ఇందులో భాగంగానే పిల్లలు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో వార్డు మాజీ కౌన్సిలర్ ఆర్.సునీత వెంకటేశ్వరరెడ్డి, ఉప్పర రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ మనీప్రియ,ఎంఈఓ 2 ప్రకాష్ , స్కూల్ కమిటీ చైర్మన్ మాధవి, గ్రామస్థులు శ్రీనాథ్,బసప్ప మరియు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# వైఎస్సార్సిపి మహిళా కమిటీ అధ్యక్షులు.

ఇబ్రహీంపట్నం ,ఇది నిజం ప్రతినిధి :పార్టీ అధ్యక్షులు వై.యస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో,మాజీ మంత్రివర్యులు మరియు మైలవరం నియోజకవర్గ సమన్వయకర్త జోగి రమేష్ ఆశీసులతో జి.కొండూరు మండలం,కుంటముక్కల గ్రామ మాజీ ప్రెసిడెంట్ వంగూరి కుమారి కి ఎన్టీఆర్ జిల్లా మహిళ విభాగం జనరల్ సెక్రెటరీ గా నియమించిన సందర్భంగా ఈ రోజు ఇబ్రహీంపట్నం లోని మైలవరం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీమంత్రి వర్యులు జోగి రమేష్ మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా వంగూరి కుమారి ధుశాలవతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో మైలవరం నియోజకవర్గ సమన్వయకర్త జోగి రమేష్ మరియు మండలం పార్టీ అధ్యక్షులు జడ రాంబాబు గ్రామ పార్టీ అధ్యక్షులు పామర్తి అప్పారావు మరియు పార్టీ నాయకులు,వంగూరి కెనెడి ,లింగాల భాస్కర్ రావు,యువత, కార్యకర్తలు. పాల్గొనారు.



# నిస్వార్థ నాయకుడు అంబటి బ్రాహ్మణయ్య

**దేవినేని ఉమామహేశ్వర రావు.**

ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ రూరల్,గొల్లపూడి.ఇది నిజం ప్రతినిధి :.నిస్వార్థ నాయకుడు అంబటి బ్రాహ ణయ్య అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు అన్నారు. బ్రాహ్మణయ్య వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం నాడు గొల్లపూడి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేవినేని ఉమా మాట్లాడుతూ, పంచాయతీ వార్డు సభ్యుడి స్థాయి నుంచి సర్పంచ్‌గా, సమితి అధ్యక్షుడిగా, ఎమ్మెల్యే గా, ఎంపీగా సమర్థవంతంగా పదవులు నిర్వహించి వాటికి వన్నె తెచ్చిన ఆదర్శ నేత అని కొనియాడారు. అంబటి బ్రాహ్మణయ్య కృష్ణా జిల్లా టిడిపి అధ్యక్షుడిగా తొమ్మిదేళ్లు పని చేసిన క్రమంలో ఉమ్మడి కృష్ణాజిల్లాలో పాదయాత్ర, సైకిల్ యాత్రలుఆయనతో పాటు కలసి చేసిన సందర్భాన్ని గుర్తు చేసుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి అత్యంత సన్నిహితంగా ఉండేవారని, ఆయన కుమారుడు హరిప్రసాద్ కూడా ఎమ్మెల్యేగా పనిచేసారని తెలిపారు. ప్రతిరోజు చేసే కార్యక్రమాలను డైరీ రాసుకునే అలవాటు బ్రాహ్మణయ్య కి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.



# పాకాలలో ఘనంగా వైకాపా వాలంటీర్ల విభాగం

## అధ్యక్షులు వి. గోపి జన్మదిన వేడుకలు.

పాకాల, ఇది నిజం ప్రతినిధి :.పాకాల మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వాలంటీర్ల విభాగం అధ్యక్షులు వి. గోపి జన్మదిన వేడుకలు మంగళవారం మండల కేంద్రంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకుల సమక్షంలో గోపి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కేక్ పంపిణీ చేసి కార్యకర్తలు తమ అభిమానాన్ని చాటుకున్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు మాట్లాడుతూ.. "వి. గోపి పార్టీ బలోపేతానికి, వాలంటీర్ల వ్యవస్థను సమన్వయం చేయడంలో ఎంతో కృషి చేస్తున్నారు. వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అన్నారు." ఈ వేడుకల్లో మండల స్థాయి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ అనుబంధ విభాగాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు. గోపి కి పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సత్కరించి తమ ఆత్మీయతను చాటుకున్నారు.



# పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని అన్నదానం.

చౌడేపల్లి మండలం, ఇది నిజం ప్రతినిధి : జనసేన నేత కోలా సోమశేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేనాని కొణిదెల పవన్ కళ్యాణ్ ఆరోగ్యం సంపూర్ణంగా కుదుటపడాలని ఆకాంక్షిస్తూ పుంగనూరు నియోజకవర్గ జనసేన నాయకులు కోలా సోమశేఖర్ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కర్ణాటకలోని బెంగళూరులో ఉన్న విభిన్న ప్రతిభావంతుల ఆశ్రమంలో తన కుటుంబ సమేతంగా పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.అంతకుముందు పవన్ కళ్యాణ్ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించిన కోలా సోమశేఖర్ మాట్లాడుతూ "నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పరితపించే నాయకుడు పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధిలో ఆయన పోషిస్తున్న పాత్ర అనిర్వచనీయమన్నారు ఆయన త్వరగా పూర్తి ఆరోగ్యంతో కోలుకుని, ప్రజాసేవలో నిమగ్నం కావాలని కోరుకుంటూ ఈ కార్యక్రమాన్ని చేపట్టాం అని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పవన్ కళ్యాణ్ నిర్వహిస్తున్న శాఖలు అత్యంత సమర్థవంతంగా పనిచేస్తున్నాయని ఆయన కొనియాడారు. కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా, వినూత్న పాలనతో రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తున్నారని సోమశేఖర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కోలా సోమశేఖర్ దంపతులతో పాటు స్థానికులు పాల్గొన్నారు.





# బోయకొండ గంగమ్మ సేవలో

## గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి.

చౌడేపల్లి మండలం, ఇది నిజం ప్రతినిధి : శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మ ఆలయాన్ని ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంధాలయాల సంస్థల చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి సందర్శించారు ఆయనకు ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం సాదరంగా ఆహ్వానం పలికారు అమ్మవారి దర్శన భాగ్యం అయిన తర్వాత మండపంలో వేద ఆశీర్వాదం అమ్మవారు తో పాటు శేష వస్త్రాలను అందించి గౌరవించారు కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆయన కుటుంబం చల్లగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు గురువారెడ్డి తెలిపారు ఆలయం అధికార అర్చక సిబ్బంది చౌడేపల్లి లైబ్రేరియన్ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.








# అటు అక్కినేని చాన్స్- ఇటు అమెరికా టూర్



తెలుగు సినీ పరిశ్రమలో దిగ్గజ గాయకుడు ఘంటసాల ఒక్కసారిగా కనుమరుగు అయిన తరువాత ఆయన వారసత్వం కోసం అతి పెద్ద పోటీయే జరిగింది. తెలుగు సినీ పరిశ్రమలో దిగ్గజ గాయకుడు ఘంటసాల ఒక్కసారిగా కనుమరుగు అయిన తరువాత ఆయన వారసత్వం కోసం అతి పెద్ద పోటీయే జరిగింది. ఘంటసాల మాదిరిగా గొంతు అనుకరించి పాడాలా లేక ఆయన పాడే పద్ధతులు ఆకళింపు చేసుకుని తమదైన శైలిలో కలగలిపి పాడాలా అన్నది ఒక చర్చ. మొదట్లో అయితే ఘంటసాల గొంతు మాదిరిగా ఉంటే చాలు నెగ్గేయవచ్చు అనుకున్న వారి హవా సాగింది. కానీ తరువాత ఘంటసాల వారసత్వం అంటే ఏమిటో ఎస్పీ బాలు నిరూపించారు. దీని కోసం ఆయన చాలా కష్టపడ్డారు. ఒక దశలో సినీ పరిశ్రమ నుంచి నిరాదరణకు గురి అయినా తట్టుకుని లేచి నిలబడ్డారు. అదే పరిశ్రమలో బాలు లేనిదే తెలుగు సినిమా పాట లేదు అనిపించారు.

తన గొంతు వద్దు అనుకున్న దిగ్గజ నటుల చేత తన పాట సూపర్ హిట్ అనిపించారు. అలా దశాబ్దాల పాటు ఆయన సినీ సీమను ఏలారు ఎస్పీబీకి తెలుగు సినిమా రంగంలో అందరు గాయకులకు పాడి మెప్పించే చాన్స్ సులువుగానే వచ్చింది కానీ అక్కినేనికి మాత్రం బాలు గొంతు కలపలేకపోయారు. ఎందుకంటే అక్కినేని పాట అంటే ఘంటసాల ఉండాల్సిందే. లేదా అచ్చం ఆయన గొంతు పోలిన తీరులో పాడి మెప్పించాల్సిందే. ఆ విధంగా పాడేందుకు రామకృష్ణ ఉండడంతో ఏఎన్నార్ కి పాడే చాన్స్ అయితే బాలూకి దక్కకుండా పోతూ వచ్చింది. అయితే బాలూతోనే అక్కినేనికి పాడించాలని పంతం పట్టిన ఒక ప్రముఖ దర్శకుడు గోల్డెన్ చాన్స్ ఇచ్చారు ఛత్రపతి శివాజీ వీరత్వం.. దర్శకుడు బాపూ అక్కినేనితో బుద్ధిమంతుడు మూవీ తీసి హిట్ కొట్టారు.

ఆ తరువాత అదే చిత్ర కల్పన బ్యానర్ మీద అక్కినేని హీరోగా లత హీరోయిన్ గా 1973లో అందాల రాముడు సినిమాను తీయడానికి సన్నాహాలు చేసుకున్నారు. ఆ మూవీలో అన్ని పాటలను బాలు చేత పాడించాలని అనుకున్నారు. ఆ మేరకు హీరో అక్కినేనిని కూడా ఒప్పించారు. ఇక బాలుకి ఇది బంగారం లాంటి అవకాశం అక్కినేనికి పాడితే సినీ పరిశ్రమలో తాను సంపూర్ణ గాయకుడిగా తిరుగులేని ముద్ర వేసుకోవచ్చు అన్నది ఆయన ఆలోచన. ఇక అంతా ఓకే అనుకున్నా అడ్డు ఏముంది పాడడమే మిగిలింది. కానీ అక్కడే అతి పెద్ద ఆటంకం ఎదురైంది. అది ఊహించనిది కూడా అయింది. అమెరికా టూర్ : బాలూకు అనుకోకుండా అమెరికా టూర్ వచ్చి పడింది. అది ఆయన తొలిసారి గాయకుడిగా చేస్తున్న అమెరికా ట్రిప్. పైగా ఆ టూర్ డేట్స్ అన్నీ కన్ ఫర్మ్ అయిపోయాయి.

# ట్రైలర్ టాక్: ఛత్రపతి శివాజీ వీరత్వం..



ఎమోషనల్ విజువల్ ట్రీట్ మరాఠా సామ్రాజ్య స్థాపకుడు, ఛత్రపతి శివాజీ మహారాజ్ వీరగాథను వెండితెరపై ఆవిష్కరిస్తూ రూపొందిన -రాజా శివాజీ- చిత్ర ట్రైలర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. మరాఠా సామ్రాజ్య స్థాపకుడు, ఛత్రపతి శివాజీ మహారాజ్ వీరగాథను వెండితెరపై ఆవిష్కరిస్తూ రూపొందిన -రాజా శివాజీ- చిత్ర ట్రైలర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. రితేష్ దేశ్‌ముఖ్ ప్రధాన పాత్రలో నటిస్తూ స్వయంగా దర్శకత్వం వహించిన ఈ చిత్రం.. మరాఠా చరిత్రను అత్యంత భారీ స్థాయిలో చూపించబోతోందని ట్రైలర్ చూస్తుంటే స్పష్టమవుతోంది. ఐదు దశాబ్దాల క్రితం జరిగిన చారిత్రక పోరాటాలను కళ్లకు కట్టినట్లు చూపించడంలో చిత్ర బృందం సఫలమైందని ట్రైలర్ చెబుతోంది. ట్రైలర్ ఆరంభంలో ఒక చిన్నపిల్లాడు మొఘలుల జెండా గురించి అడిగే ప్రశ్నతో కథలోని గాంభీర్యం అర్థమవుతుంది. అణచివేతకు గురవుతున్న ప్రజల ఆవేదనను.. స్వరాజ్య స్థాపన కోసం ఒక వీరుడు చేసే అగ్నిపరీక్షను ఈ చిత్రంలో అద్భుతంగా చూపించారు. శివాజీ మహారాజ్ పాత్రలో రితేష్ దేశ్‌ముఖ్ ఆహార్యం ..గంభీరమైన మాట తీరు ప్రేక్షకులను కట్టిపడేస్తున్నాయి. ముఖ్యంగా స్వరాజ్యం గురించి అతడు చెప్పే సంభాషణలు రోమాంచితంగా ఉన్నాయి. సాంకేతికంగా ఈ సినిమా అత్యున్నత ప్రమాణాలతో రూపొందిందని ట్రైలర్ విజువల్స్ చెబుతున్నాయి. నాటి కాలం నాటి కోటలు, యుద్ధ క్షేత్రాలు .. సహజ సిద్ధమైన వాతావరణాన్ని చాలా జాగ్రత్తగా తీర్చిదిద్దారు. శివాజీ మహారాజ్ - అఫ్జల్ ఖాన్ మధ్య సాగే మైండ్ గేమ్స్, యుద్ధ తంత్రాలు ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. అజయ్-అతుల్ అందించిన నేపథ్య సంగీతం ప్రతి సన్నివేశానికి ఒక కొత్త ఊపిరిని పోసి ప్రేక్షకులలో దేశభక్తిని నింపుతోంది. మాస్ హీరోకు ఫ్యామిలీ ఎమోషన్స్ తోడైతే బాక్సాఫీస్ హిట్టే నటీనటుల విషయానికి వస్తే.. శివాజీ మహారాజ్ తల్లి జిజియాబాయి పాత్రలో జెనీలియా దేశ్‌ముఖ్ అద్భుతమైన అభినయాన్ని కనబరిచారు. ఒక వీరుడిని తయారు చేసే శక్తివంతమైన తల్లిగా ఆమె పాత్ర సినిమాకు ప్రాణవాయువులా కనిపిస్తోంది. మరోవైపు అఫ్జల్ ఖాన్ పాత్రలో సంజయ్ దత్ క్రూరత్వం .. పవర్‌ఫుల్ లుక్ సినిమాపై అంచనాలను రెట్టింపు చేశాయి. ఈ పాత్రల మధ్య సాగే ఘర్షణ వెండితెరపై ఒక విజువల్ వండర్‌గా ఉండబోతోంది. ఓవరాల్ గా -రాజా శివాజీ- ట్రైలర్ ఒక దృశ్య కావ్యంలా ఆకట్టుకుంటోంది. చరిత్రను గౌరవిస్తూ..

# షారుఖ్ 'కింగ్' కోసం ఇంటర్నేషనల్ పాప్ సింగర్?

బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్ హీరోగా నటిస్తున్న అవైటెడ్ చిత్రమే "కింగ్". దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ తెరకెక్కిస్తున్న ఈ సాలిడ్ యాక్షన్ చిత్రం కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తుండగా సిద్ధార్థ్ ఆనంద్ ఈ సినిమా కోసం స్పెషల్ ప్లానింగ్ లు చేస్తున్నట్టు సాలిడ్ బజ్ వినిపిస్తుంది. దీని ప్రకారం ఈ సినిమా కింగ్ కోసం ఇంటర్నేషనల్ పాప్ సింగర్ ఈడీ షీరన్ ని సంగీత దర్శకుడు అనిరుద్ దింపుతున్నట్టు తెలుస్తుంది. పాప్ రంగంలో ఈడి షీరన్ ఎంత పాపులర్ అనేది అందరికీ తెలిసిందే. ఇపుడు తన నుంచి కింగ్ సినిమా కోసం స్పెషల్ సాంగ్ చేయడం అనేది క్రేజీ అంశమే అని చెప్పాలి. మరి అనిరుద్ ఎలాంటి సాంగ్ ని ప్లాన్ చేస్తున్నాడో చూడాలి. ఇది పాన్ వరల్డ్ లెవెల్లో ఎంత వరకు వర్క్ అవుతుందో కూడా చూడాల్సిందే మరి. ఇక ఈ అవైటెడ్ సినిమా ఈ ఏడాది డిసెంబర్ లో విడుదల అవుతున్న సంగతి తెలిసిందే.



# రూ.200 కోట్లు కొట్టిన మలయాళం మూవీ..



తెలుగులో క్లిక్కయ్యేనా? సరదా సన్నివేశాలు, భావోద్వేగ క్షణాలు, నాస్టాల్జియా.. అన్నీ కలిసి ప్రేక్షకులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దినట్లు ట్రైలర్ స్పష్టం చేస్తోందిమలయాళంలో సంచలనం సృష్టించిన వాలా 2 ఇప్పుడు తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతోంది. కేవలం రూ.10 కోట్ల బడ్జెట్ తో రూపొందిన ఆ చిత్రం, విడుదలైన రెండున్నర వారాల్లోనే రూ.200 కోట్లకు పైగా వసూళ్లను సాధించి అందరినీ ఆశ్చర్యపరిచింది. చిన్న సినిమాగా మొదలై భారీ విజయాన్ని అందుకున్న ఆ మూవీ.. ఇప్పుడు తెలుగులోనూ అదే స్థాయి రెస్పాన్స్ పొందుతుందా అన్న ఆసక్తి నెలకొంది. ఏప్రిల్ 24న తెలుగు రాష్ట్రాల్లో వాలా 2 మూవీ విడుదల అవ్వనుంది. రీసెంట్ గా విడుదలైన తెలుగు ట్రైలర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఆ ట్రైలర్ ను నేచురల్ స్టార్ నాని విడుదల చేయడం విశేషం. ట్రైలర్ ను బట్టి చూస్తే, స్కూల్, కాలేజ్ జీవితం చుట్టూ తిరిగే కథగా ఈ చిత్రం ఉండబోతోందని అర్థమవుతోంది. నలుగురు స్నేహితుల జీవితాల్లో విద్యార్థి దశ ఎంత ముఖ్యమో, ఆ సమయంలో ఎదురైన అనుభవాలు వారి భవిష్యత్తును ఎలా ప్రభావితం చేశాయో సినిమాలో చూపించారు. ఛత్రపతి శివాజీ వీరత్వం.. ఎమోషనల్ విజువల్ ట్రీట్ సరదా సన్నివేశాలు, భావోద్వేగ క్షణాలు, నాస్టాల్జియా.. అన్నీ కలిసి ప్రేక్షకులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దినట్లు ట్రైలర్ స్పష్టం చేస్తోంది. యూత్ ను టార్గెట్ చేస్తూ సినిమా తీసినట్లు తెలుస్తోంది. ఆ చిత్రానికి సావిన్ సాా దర్శకత్వం వహించారు. ఇందులో హాషీర్ హెచ్, అలన్ బిన్ సిరాజ్, అజిన్ జాయ్, వినాయక్ వి వంటి యువ నటీనటులు ప్రధాన పాత్రల్లో నటించారు. వీరి నటనకు ఇప్పటికే మలయాళ ప్రేక్షకుల నుంచి ప్రశంసలు లభించాయి. అలాగే అనుభవజ్ఞులైన బిజు కుట్టన్, సుధీష్, విజయ్ బాబు వంటి నటులు కూడా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఇది ముందుగా వచ్చిన వాలా సినిమాకు సీక్వెల్ గా రూపొందింది. మొదటి భాగం ముగిసిన దగ్గర నుంచి కథ కొనసాగుతూ, ప్రధాన పాత్రల జీవితాల్లో వచ్చిన మార్పులు రెండో భాగంలో చూపించారు. మాస్ హీరోకు ఫ్యామిలీ ఎమోషన్స్ తోడైతే బాక్సాఫీస్ హిట్టే కాలేజ్ జీవితం, మారుతున్న స్నేహాలు, అనూహ్య మలుపులు కథను ఆసక్తికరంగా మలిచాయి. సినిమాలో ప్రత్యేక ఆకర్షణగా ప్రేమమ్ చిత్రానికి నివాళి అర్పించిన సన్నివేశాలు ఉండటం గమనార్హం. ఆ సినిమా ఇచ్చిన ఫీలింగ్ ను గుర్తు చేసే కొన్ని క్షణాలు ఇందులో కనిపిస్తాయని ట్రైలర్ ద్వారా తెలుస్తోంది. తెలుగులో ఆ సినిమాను సాహు గారపాటి తన షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై విడుదల చేస్తున్నారు. ఇప్పటికే సంక్రాంతికి మంచి విజయాన్ని అందుకున్న ఆయన.. ఇప్పుడు మలయాళ హిట్ మూవీని తెలుగులో ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తుండటం ఆసక్తికరంగా మారింది. మొత్తం మీద, యూత్ ఫుల్ కంటెంట్, ఎమోషనల్ టచ్, నాస్టాల్జిక్ మూమెంట్స్ తో వాలా 2 తెలుగు ప్రేక్షకులను అలరించే అవకాశాలు కనిపిస్తున్నాయి.



Printed, Published & Owned by Madala Venkata Seshagiri, Printed at M/S Bhanuprakash Power Printers, H.N. 4-9309, Osmansahebpet, Nellore - 524002
and Published from H.No. 20-11, Flat No 306, 3rd Floor, Nalanda Apartments, Tekkemitta, Nellore - 524003,
Editor, Mandala Venkata Seshagiri, RNI Regd. No : APTEL/2012/45871, Ph: 0861-2322688, Cell: 93980 90609, idinijamdaily@gmail.com